# ఆనందబోధిని



# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| ఋణసమస్య—(సంపాదకీయము) | ... | ... | ౮౧ |
| మిర్చి-మసాలా—(ప్రపంచవీక్షణ) | ... | ... | ౮౩ |
| "ఆంధ్రుల మేలునకు ఆనందబోధిని"—(హెచ్చరిక) | | ... | ౮౭ |
| దేశదిమ్మరి—(రాజకీయ హాస్యము) | ... | ... | ౮౮ |
| ప్రాచీనాంధ్రప్రశస్తి—(చరిత వ్యాసము) | ... | ... | ౯౦ |
| విదేశములందుండు భారతీయుల సంఖ్య— | ... | ... | ౯౨ |
| నివాళి—(పద్యములు) ... | ... | ... | ౯౩ |
| కళ—ప్రబోధము—(కళావ్యాసము) | ... | ... | ౯౬ |
| శ్రీశ్యామలా స్తవము—(పద్యములు) | ... | ... | ౯౭ |
| పొలిమేరగాంధి—(జీవితము) ... | ... | ... | ౧౦౦ |
| విచిత్రవార్తలు—(వార్తాసంగ్రహము) | ... | ... | ౧౦౨ |
| దారిద్ర్య పిశాచి—(పద్యములు) ... | ... | ... | ౧౦౪ |
| పాఠకుల ప్రశ్నలకు సమాధానములు— | ... | ... | ౧౦౫ |
| గురువు: ఆధ్యాత్మిక మార్గదర్శి—(వేదాంతము) | ... | ... | ౧౦౭ |
| పసుపు—(గృహప్రయోగ వ్యాసము) | ... | ... | ౧౦౯ |
| కన్యాశుల్కం—(సామాజిక వ్యాసము) | ... | ... | ౧౧౧ |
| మొదట దొరలువచ్చినపుడు—(సామాజిక చిత్రములు) | | ... | ౧౧౨ |
| చందనము—(వైద్యవ్యాసము) ... | ... | ... | ౧౧౩ |
| శారదాబిల్లు భయము (హాస్యచిత్రములు) | ... | ... | ౧౧౫ |
| పద్ధతుల మారుచున్నవిధం—(వేషభాషల చిత్రవిమర్శ)... | | ... | ౧౧౬ |
| ఆంగ్ల భారతదేశముల ఆర్థిక బాధ్యతలు—(రాజకీయ వ్యాసము) | | ... | ౧౧౭ |
| నాడీభేదము—(సామాజిక విమర్శ) | ... | ... | ౧౧౯ |



పొడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలో కొంచె కొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహపొడ, మేహకారికపొడ తీటకురుపులు, మొదలగు యితరచర్మ రోగములను ఖండించి మనస్సును రమింపచేయ తగినదియును 3 దినములలో పైచెప్పినవ్యాధులను నివర్తి చేయదగినది. ఒక అవున్సు 0-4-0

పండ్లపొడి.



ఈ చూర్ణములోకొంత యెత్తుకొని ఉదయములో పండ్లశుద్ధి చేయుచు వచ్చిన దిగువచెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసననుకొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకలవిధ దంతరోగములు యావత్తున్ను ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును. ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0.

12 డబ్బిలు 1-4-0 6 డబ్బిలు 0-10-0

ధనలక్ష్మి కంపెని, నెం. 6 వెంకటేశ మొదలివీధి, సౌకార్ పేట్, మద్రాసు.


"రోజ్‌లాడ్డైమన్డు" నగలు
చూచి వజ్రములని భ్రమించుచున్నారు.
సవరపు బంగారపు పూత.
క్యాటలాగ ఉచితము.
వేనవేలు ఖర్చగుచున్నది.
మాయరాళ్లనుకొని మోసపోకుడు.
S. BRAHMA
పి. గోపాలస్వామినాయుడు & సన్స్
పరంగిపట్టై పోష్టు. (మద్రాస్.)

ఇక హార్మోనియమును వాయించుట బహు సులభము!

# హార్మోనియానుభవ సంగీతరత్నము.



ఇయ్యది యుపాధ్యాయుడు లేకనే స్వయముగా నెల్లరు నీవాద్యము వాయింప నేర్చుకొనుటకు వలయు పెక్కు సులభ మార్గములను విశదీకరించి బోధించుటలో నద్వితీయమైనదని చెప్పుట యతిశయోక్తి కాదు. ఇందు సప్తస్వరములు వాటి యంతరభేదములు, తాళములు వాటిలోని భేదములు, చక్కగా వివరించి విద్యార్థులకు ఒక్కమారు చదివిన మాత్రముననే బాగుగ గ్రహించుకొనుటకు వీలైయుండునటుల వ్రాయబడియున్నవి. మేళకర్తలగు ప్రధానరాగములు, ఆరాగములలో ప్రతిదానికిని వచ్చెడి స్వరముల వివరణములు, మేళకర్త రాగములనుండి యుద్భవిల్లిన పెక్కు జన్యరాగములు, ఆరాగములలో ప్రతిరాగమందలి స్వరములు, ఇవి యెంతయు విపులముగా వివరించి పాఠకులకు దేటతెల్లమై తెలియునటుల ప్రదర్శింపఁబడియున్నవి. విశేషముగా ప్రజానురంజనమైయుండు పెక్కు ద్రవిడాంధ్ర సంస్కృతభాషా కీర్తనములు స్వరములతోఁ గూడ నిందుఁ జేర్పబడియున్నవి. ఇంకయు నెన్నియో యపూర్వములును, పాఠకుల కావశ్యకములు నగువిషయములు నిందు వ్రాయబడియున్నవి. అవన్నియు నిందు వివరించి వ్రాయబూనిన నదియు నొక గ్రంథమగును. ఇట్టిసమగ్రమును, సంగ్రహమును నగు సంగీతగ్రంథము మరియొండుండబోదు. గ్రంథమును జూచినవారికి దీనిప్రాశస్త్యము దెలియకపోదు. వెంటనే యీగ్రంథము దెప్పించుకొనుడు.

దీని వెల రూ. 1—0—0 మాత్రమె. తపాలా ఖర్చు ప్రత్యేకము.

| | రూ. | అ. | పై. |
|---|---|---|---|
| సతీపతి కుతూహల రహస్యములు ... ... | 2 | 0 | 0 |
| మతివంచన దీపిక ... ... ... ... | 1 | 4 | 0 |
| ఆనంద అగ్ల భాషాబోధిని ... ... ... | 2 | 0 | 0 |
| కుటుంబవినోద కథలు ... ... ... ... | 1 | 8 | 0 |
| సకల సర్వగుణ అదృష్టదీపిక (1,2 భాగములు జేర్చి) ... | 1 | 8 | 0 |
| మహాపతివ్రతల కథలు ... ... ... ... | 0 | 8 | 0 |

కరుణానిధి డిపో, 1/6 వెంకటేశమేస్త్రీవీధి, మదరాసు.

శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కని కల్ల నిజము దెలిసిన మనుజుడె పో నీతిపరుడు ॥

సంపుటము ౨ } ౧౯౩౧-వ సం॥ ఆగష్టు ౧-వ తేది, మదరాసు. { సంచిక 3

## ఋ ణ స మ స్య.

కరాచీలో జరిగిన అఖిలభారత దేశీయ మహాజనసభ భారత దేశముయొక్క ఆర్థిక సంబంధమగు వ్యవహారముల గురించిన ఆలోచనలను గావింపవలసినదిగ నొక ప్రత్యేక సంఘము నేర్పరచియున్నది. ఆసంఘము తగిన విచారణల సాగించి ఒక నివేదికను తయారుగావించి యున్నది. ఆనివేదికయందలి ప్రథమభాగము యిటీవలనే ప్రచురింపబడియున్నది. కాంగ్రెసు నియమిత ప్రత్యేకసంఘము అత్యంత శ్రద్ధతో పరిశోధించి బ్రిటను భారతదేశముల మధ్యగల ఆర్థిక వ్యవహారములను ఆనివేదికయందు పొందుపరచియున్నది. వెలువడిన ప్రథమసంపుటమందు భారతదేశము చెల్లింపవలసిన ఋణములుగ భావింపబడుచున్న విషయములన్నియు పొందుపరుపబడియున్నవి. బ్రిటిషు ప్రభుత్వము భారత దేశము నేలుటకు ప్రారంభించినది మొదలు యిప్పటివరకును యీ ప్రభుత్వమేవిధమున భారత దేశముమీాద భారముమోపినదియు ప్రథమ సంపుటమందు స్పష్టీకరింపబడినది. నాటినుండి నేటివరకును భారత దేశము 110 కోట్ల రూపాయలు బ్రిటనునకు చెల్లింపవలయుననియు యిందుండి కొంత మొత్తము చెల్లింపబడినదనియు ప్రభుత్వము చెప్పుచున్నది. పైన పేర్కొనబడిన మొత్తములో 729 కోట్ల రూపాయలు భారత దేశము నెత్తిన అనవసరముగ నుంచబడినదనియు యీ మొత్తమును భారతదేశమునకు బ్రిటను దేశము యివ్వవలసియుండుననియు ప్రత్యేక సంఘము పేర్కొనియున్నది.

ఈ సంఘముచే సమకూర్చబడిన లెక్కలబట్టిచూడ వీరు గావించియుండిన సలహాలు యెంతయు సక్రమముగ లేవని తేలుచున్నదనియు కాంగ్రెసువంటి తీవ్రజాతీయ మహాసంస్థచే నియమింపబడియున్న సంఘ మీరీతి మితవాద పక్షమునకు వలె సలహాలనిచ్చు టెంతమాత్రమును సమంజసముగ లేదనియు అనేకమంది తలంచుచున్నారు. ఈప్రత్యేక విచారణసంఘము వారి సూచనలు యీ నెల 6.వ తేదిన బొంబాయి నగరమున సమావేశమగు అఖిలభారత కాంగ్రెసు సంఘముచే సూక్ష్మముగ ఆమోదింపబడుననుటలో అతిశయోక్తి యించుకేనియు లేదు. కాని యీప్రత్యేకసంఘముయొక్క సలహాలు ప్రభుత్వముయొక్క భారతఋణము పూర్తిగ మనకు జోక్యము లేదని చెప్పవలసినదిగ నిర్ణయింపబడిన లాహూరుతీర్మానమున కపాయము వాటిల్ల జేయునదై యున్నది. లాహూరు తీర్మానము కరాచీలో గావింపబడిన సామరస్య తీర్మానముతో కొంతవరకు వోకమూలకు త్రోయబడినదయినను కొంత జీవముండెడి దనియు ఆజీవమును యీప్రత్యేక సంఘము పూర్తిగ వోకమూలకు త్రోసివేసినదనియు కొందరు తలంచుచున్నారు. భారతదేశముయొక్క ఆర్థిక దౌర్భాగ్యమునకు బ్రిటిషుదేశమే కారణమను ప్రత్యేకసంఘము, యించుమించు సగము ఋణమును భరింప నంగీకరించుట యనునది యేటిన్యాయమోయని తలంచువారు చాలమందియున్నారు. భారతదేశమున జాతీయ స్వపరిపాలనమును ప్రారంభింపవలయుననిన న్యాయైకవర్తన మవసరమనియు విపరీతమగుయెట్టి పన్నులనుగాని భారతదేశము మోయజాలదనియు చెప్పిన ప్రత్యేకసంఘము, ఋణభారములోని సగము నంగీకరించుటలోనగల సదభిప్రాయమును బ్రిటను గ్రహింప వలసియున్నది. అట్లు గ్రహించిన బ్రిటను న్యాయసమ్మతమగు వర్తనమును ప్రదర్శింపవలయును. అట్లు గావించనిచో ఐర్లెండు దేశము కోరినటులుగ నష్టపరిహారమును కోరవలసి యుండునని చాలమంది తలంచుచుందురు.

ఇట్టి దేదియును రాకుండులాగున చేయు భారము రౌండుటేబిల్ సభమీద నున్నది. న్యాయసమ్మతమగు విషయములను చక్కగ పరిహరించునెడల సామరస్య భావములు ప్రబలి సభసక్రమముగ సాగగలదు. అట్లుకానినాడు రౌండుటేబిల్ సమావేశమువలన గాని ఫెడరల్ కమిటీవలనగాని దేశమున కెట్టి శాంతియు అలవడదు. కాన ప్రభుత్వ మీసమయమున న్యాయవర్తనమును ప్రదర్శించుగాక.

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

**Tear gas ఉపయోగము:**—అమెరికా మున్నగు దేశములందలి తీవ్రమగు లొంగని దొంగల నణచుటకై Tear gas అను ఒకవిధమగు విషవాయువు ఉపయోగించుట వాడుకయైనది. ఈవాయువును భారత దేశములో రాజకీయాందోళనా సమయములం దుపయోగింప వలయునని యెవ్వరో కొందరు పోలీసు అధికారులు సలహా నిచ్చినట్లును ఆవిషయమై విరుద్ధాభిప్రాయమును కార్మిక ప్రభుత్వము వెలిగ్రక్కినట్లును యిటీవల పత్రికలందు ప్రకటింపబడియున్నది. ఈవిషయమున కార్మికప్రభుత్వ మింత బుద్ధివైశద్యమును ప్రదర్శించి యున్నందుల కెంతయు సంతసము. భారత దేశమున ప్రజలు గుంపులుగూడుసమయమున యీవిష వాయువును ప్రయోగించునెడల ప్రజలు చెదరిపోవుట నిజమైనను ఆ చెదరిపోవు వేగములో యెందరు వేలకొలది పాదములక్రిందపడి నలిగి మరణింతురో యించు కేనియు ఆపోలీసువా రాలోచింపరైరి. ఇట్టిసలహాల నొసంగు మహనీయులను దేవతలనవలయునో దానవులనవలయునో బోధయగుట లేదు.

**ఆంధ్రరాష్ట్రీ జాతీయోప సంఘపు ఎన్నికలు:**—గత నెల 14–వ తేదీన విశాఖ పట్టణమున సమావేశమయిన ఆంధ్రరాష్ట్రీ జాతీయోప సంఘసభయందు అధ్యక్షుని యొక్కయు కార్యదర్శులయొక్కయు యెన్నికలు శాంతముగ న్యాయ సమ్మతముగ జరిగియున్నందులకు కెంతయు సంతసించుచున్నాము. శ్రీ కోటగిరి వేంకట కృష్ణారావుగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, న్యాపతి నారాయణమూర్తి, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు కార్యదర్శులుగను యెన్నుకొనబడిరి. దేశసేవాపరాయణులగు శ్రీ కృష్ణారావుగారు సహాయ నిరాకరణోద్యమ ప్రారంభమునుండియు త్యాగియై మారనిపక్షమునకు చెందిన నిరాడంబర సేవాదీక్షితులై పాటుపడుచున్న వారగుటచే వీరినాయకత్వముక్రింద ఆంధ్రరాష్ట్రీ జాతీయోపసంఘము సక్రమముగ సామరస్యముగ సాగగలదనుట నిర్వివాదాంశము. శ్రీగోపాలరెడ్డిగారు న్యాపతి నారాయణమూర్తిగారును ధైర్యముగల ఆలోచించగల యువకులు. ఇంక శ్రీ కాళేశ్వరరావుగారన్ననో అనుభవ

ముగల కాంగ్రెస్ నాయకులు. మొదటి యిరువురును ఆంధ్ర యువకుల కాదర్శప్రాయమగు వర్తనమును గత జాతీయ సమరసమయమున ప్రదర్శించియుండిరి. శ్రీకాళేశ్వరరావుగారి యొక్క సేవాపరాయణత ఆంధ్రదేశమునకు చిరపరిచితము. ఇట్టి కార్యదర్శులను యెన్నుకొనిన ఆంధ్రరాష్ట్రము ముందు వత్సరము చురుకుదనమగు కార్యక్రమము త్వరలో ఆచరణలోనికి గొనిరాబడుటను చూడగలదు. నిశ్చితాభిప్రాయముగల అధ్యక్షులు పట్టుదల పూనిక, ఉత్సాహముగల కార్యదర్శులు, ప్రజామోదమును బడసిన కార్యనిర్వాహక వర్గము మున్నగు హంగులను గలిగిన ఆంధ్రరాష్ట్ర జాతీయోప సంఘము సరియగు సేవను నాంధ్రదేశమున కొనరించుగాత.

పికెటింగ్-ఎరెస్టులు:—గాంధీ ఇర్విన్ సంధిషరతుల ననుసరించి ఉద్రేకములేని శాంతయుతమగు పికెటింగును వాలంటీర్లు సాగించుకొనవచ్చునని యుండగ రాజధాని యందచ్చటచ్చట కల్లుదుకాణములను పికెట్ చేయువారలను పోలీసులు అరెస్టు చేయుచుండుట కొంత యలజడికి కారణమగుచున్నది. వాలంటీర్లు శాంతముగ పికెట్ చేయు సమయములందు పోలీసులు అడ్డువచ్చునెడల సహజముగ గుమిగూడియున్న ప్రజ లుద్రేకపూరితులగుచుందురు. ఆకారణమున శాంతి సమాధానములకు విరుద్ధము కాకుండుటకు తగినరీతిని పోలీసులు వర్తింతురు గాక యని కోరుచున్నారము.

బుట్టలోనియెలుక బయటబడినది!—హృదయమందొక యంశమునుంచుకొని పైకొక యంశమును చెప్పుటకు పూనుకొన్నను అది యెంతయోకాలము సాగదు. ఇటీవల కొంతవరకు శాంతవర్తనమును ప్రదర్శించియుండిన మౌలానా సౌకతాలీ గారి హృదయస్థాంశము కడకు పైకుబికినది. సౌకతాలీగారు కాంగ్రెసుమీదను ఆసంస్థ నాయకులమీదను తమకుగల దురాగ్రహమును పూర్తిగ నొక నివేదిక మూలమున వెళ్లగ్రక్కియుండిరి. ఆసమయమున ఉన్నవి రెండును లేనివినాల్గును కల్పించి కారములు మిరియములు నూరుట ఆయనవంటివారికి తగినపనిగాదని మా యభిప్రాయము. ఒక యేడాదికొక యేడాదికి రాజకీయానుభవ మెక్కువకావలయునుగాని యేండ్లు యెక్కువయగుకొలదియు కుశ్శంక లెక్కువయగుచుండుట భారతదేశముయొక్క దౌర్భాగ్యమనక తప్పదు. శ్రీసౌకతాలీగారు యిదివరలో ఉత్తమ

రాజకీయవర్తనమును ప్రదర్శించి సోదరులు మరణించిన యంతనే యిట్టి సంకుచిత వర్తనమును దురాగ్రహమును ప్రదర్శించుట శోచనీయము. గాంధీమహాత్ముడు ప్రజల-అందుసను మహమ్మదీయుల యాశయమునకు కేవలము వ్యతిరేకియనియు, పండిత జవహరలాలు నెహ్రూగారు కార్మికులను జమీందారులమీద రెచ్చగొట్టుచున్నారనియు అబద్ధములను బలుకుట ప్రతివారికిని ఆశ్చర్యకారణమగుచున్నది. వీరు పేర్కొనియుండిన స్వార్థత్యాగులగు ఉత్తమ రాజకీయవేత్తల నీవిధమున నిందించిన వీరలు యింక మిగత జాతీయనాయకులను దుమ్మెత్తిపోయకుండ విడచుదురని తలంచుట వెర్రితనము. కాని వీరు తమపని చక్కబెట్టుకొనుటకు మారుగ యితరులను యితరసంస్థలను చెరుపచూచుటలోనగలస్వార్థమును లోకము గ్రహించుగాక.

<u>ఎగుమతి దిగుమతులు</u>—భారతదేశపు యెగుమతి దిగుమతులు చాలవరకు తగ్గిపోయినయట్లు యిటీవల కలకత్తాయందలి ప్రభుత్వ వాణిజ్యశాఖవలన ప్రకటింపబడిన లెక్కలబట్టి తెలియుచున్నది. దిగుమతులు గతవత్సరమునకన్న 64 కోట్ల రూపాయలు తగ్గిపోయినవి. 70 కోట్ల రూపాయలు ఎగుమతిలో తగ్గిపోయినవి. ఈవిధముగ తగ్గిపోవుటకు రెండుకారణములు; ఒకటి స్వదేశీ ఉద్యమము; రెండు ప్రపంచము నావరించిన ఆర్థికదురవస్థ. 6560 లక్షల గజముల విదేశీవస్త్రముల దిగుమతి ముఖ్యముగ తగ్గిపోయినది. అట్లులే యినుపసామానులు, యంత్రములు, మోటార్లు, సిగరెట్లు మున్నగువాటియందు దిగుమతులు తగ్గిపోయినవి. దీనిని బట్టి స్వదేశీ ఉద్యమము మనదేశమున దినదినాభివృద్ధి నందుచున్నదని గ్రహింపనగును; ఇందులకు సంతసము. ఇంక ముడివస్తువుల యెగుమతిలో ముఖ్యముగ జనపనార లెక్కింపవలసియున్నది. అటుతరువాత కొంతభాగము ముడివస్తుచయ మీదేశముననే పరిశ్రమలయందుపయోగింపబడుచున్నదనవచ్చును. ఈప్రపంచ పరిస్థితులు కొంతవరకు చక్కబడ్డవనగనే యెగుమతులు కొంతవర కెక్కువ కాగలవని మానమ్మకము.

<u>ఆంధ్ర చరఖా సంఘము:</u>—అఖిలభారత చరఖాసంఘముయొక్క ఆంధ్రశాఖయొక్క గతవత్సరపు లెక్కల వివరములబట్టి యీశాఖ ఖద్దరు ఉత్పత్తియందు అత్యుత్తమమగు అభివృద్ధిని చూపుచున్నటులు తెలియుచున్నది. తమిళనాడు

చరఖాసంఘముతో పోల్చి చూచునెడల ఆంధ్రశాఖకు చాల యిబ్బందులుకలవు. అట్టి పరిస్థితులలోకూడ ఆంధ్రశాఖ చక్కని అభివృద్ధిని చూపగలిగినదనిన యీ సంఘ మెంతటి పట్టుదలతో పాటుపడుచున్నదో చదువరులే గ్రహింపగలరు. అన్నియు బాగుగనె యున్నవిగాని ఖద్దరు ఉత్పత్తిచేయు యితరవర్తకులకు సహాయ మొసంగుటలోనను కాంగ్రెస్ సర్టిఫికెట్ నొసంగుటలోనను కులతత్వమున కెక్కువప్రాముఖ్యత రహస్యముగ నియ్యబడుచున్న యట్లును, యిదివరలో ఖద్దరు వ్యాప్తికి నిష్కల్మష హృదయముతో పాటుపడుచుండిన కొందరు బ్రాహ్మణేతరులకు సర్టిఫికెట్లు యియ్యలేదనియు పుకారులు చాలకాలమునుండియు గలవు. ఇట్టిపుకారులుదయించుటకు చరఖాసంఘమువారి యిన్స్పెక్టర్ల వర్తనమె కారణమై యుండవచ్చుననిపించుచున్నది. కాంగ్రెస్ కార్యనిర్వాహకులు కులతత్వమున కెంతమాత్రమును ప్రాముఖ్యత యొసంగరాదు. ఈ యంశమును కేంద్రకార్యసంఘమువారు గమనించి వెంటనే తగినచర్యకు గైకొన వలసియున్నది.

<u>గోరుచుట్టుపైన రోకటి పోటా!</u>— ధరలు పడిపోయినవి. వర్తకము పడిపోయినది. ఎగుమతి దిగుమతులు తగ్గిపోయినవి. రూపాయి కంటికి కానుపించుట మహాకష్టమయిపోయినది. ఉన్నసిస్తుల నెటులు చెల్లించుటయా? యింటిఖర్చుల నెటులు భరించుటయా? ఋణములను తీర్చుటయా నె—వడ్డి డబ్బులనైన నెటులు చెల్లించుటయా యని తపించిపోవుచున్న ఆంధ్రదేశము విషయమున ప్రభుత్వపు రివిన్యూశాఖా వర్తనము కడుంగడు వింత గొలుపుచున్నది. కునుకునక్కమీద తాటికాయ పడినట్లు డబ్బు లేదని దివా రాత్రములు చింతించుచున్న ఆంధ్రదేశము మీద నూటికి 18¾ వంతున పన్నులు హెచ్చించి యీక్లిష్ట సమయమున చెల్లింప వలసినదిగ మెడలపై కూరుచుండునెడల యింక ఆంధ్రదేశ మే విధమున తలయెత్తగలదు?

పద్ధతి ననుసరించి కృష్ణా గోదావరి జిల్లాల భూమిసిస్తు విధానము ముప్పది వత్సరముల కొకమారు రీ సెటిల్మెంటు జరుగవలసియున్నది. ఆ క్రమము ననుసరించి 1928-వ సంవత్సరములో రీసెటిల్మెంటు జరుగవలసియుండగ ఆర్థిక పరిస్థితుల విచారణ సాగియుండలేదను కారణముచేతను రూపాయికి మూడణాలవంతున శిస్తులను హెచ్చిం

చుట అసమంజసమనియు రాష్ట్రీయ శాసనసభయందు గగ్గోలుపెట్టగ పరిస్థితుల విచారణకై 1929-వ సంవత్సరమున ఒక యుపసంఘము నియమింపబడియెను. పన్నుల నేమాత్రమును హెచ్చించుటకుతగినపరిస్థితులు కానబడుటలేదుగాన యీ ప్రయత్నము నిప్పుడు విరమించవలసినదిగ ఆసంఘము సలహానొసంగెను. అందుమీద పంటొమ్మిది మాసములు పన్నులు హెచ్చింపకుండ నిలిపియుంచి యిటీవల జూలై 1-వ తేదినుండియు పన్నులు నూటికి 18¾ వంతున హెచ్చింపబడునటులు ప్రభుత్వప్రకటనము గావింపబడియున్నది. ఈ క్రొత్తసిస్తు విధానము మూడువత్సరములలోపుగ అమలులోనికి రాగలదు. సాధారణ పరిస్థితులందే సిస్తు నింతయెక్కువ చేయు టన్యాయమగు సమయమున ధరలు మూడవవంతుకు తగ్గియున్న యీదినములలో హెచ్చుజేయుటకన్న ఘోర మింకొకటి యుండదని మాయభిప్రాయము. ప్రజలక్షేమమున కేర్పడిన రాష్ట్రీయప్రభుత్వ మీసమయమున నిట్టి నిర్బంధవర్తనమునకు గడంగు టన్యాయము గనుక యీప్రకటనమును ప్రభుత్వ ముపసంహరించుకొనవలసినదిగ కోరుచున్నారము.

---

# "ఆంధ్రుల మేలునకు ఆనందబోధిని"

:(o):

ఒక రమణీమణి హెచ్చరిక.

ఆంధ్ర సోదర, సోదరీమణులారా!

"ఆనందబోధిని" మన యాంధ్రుల మేలుకొరకును, జ్ఞానము నభివృద్ధిగావించుట కొరకును వెలువడుచున్నదనుట నిర్వివాదాంశము ఈ పత్రిక బీదలు, ధనవంతులు, బాలురు, మొదలువృద్ధులవరకు గల ఆంధ్రజాతి కుపకరింపగలదు. అనేకులు దీనినిజదివి యానందించుచున్నారు. ఈపత్రిక 'అనందబోధిని' యను తన నామమును సార్థకపరుచుకొనుచు బాలురకు విజ్ఞానమును, యౌవనులకు ఆనందమును, వృద్ధులకు వేదాంతమును బోధించుచున్నదనుటలో సందియములేదు. ఇంత స్వల్పచందాకు యిదివరకు నింత రసవత్తరమగు పత్రిక వెలువడి యుండలేదని నానమ్మిక.

అనేకములగు నవ్వు పుట్టించు పిట్టకథలు, వేదాంతము, వైద్యము, పాకశాస్త్రము మొదలయిన వాటిని గురించిన వ్యాసము లనేకములు ప్రకటింపబడుచున్నవి. ఆంధ్రుల నాంధ్రులే ప్రోత్సహింపవలయును. చందా స్వల్పము గావున బీదలు, గొప్పవారునుగూడ చందాదారులుగ వెంటనేజేరి యీ యాంధ్ర మాసపత్రికను అభివృద్ధిలోనికిఁ దెచ్చుటకుఁ బ్రయత్నింతురు గాక యని కోరుచున్నాను. కేవలము ఒక రేణువు పరిమాణము గల చీమలు వేలకువేలుజేరి యొక పెద్ద వల్మీకమును నిర్మించుచున్నవి. అట్లుండగా చీమలకన్న ఎంతయో గొప్ప పరిమాణముగల మానవు లొకటిగ జేరినయెడల పూర్తిగానిపని యెద్ది? గాన సోదర సోదరీమణులారా! ముందంజవేయుడు! వెంటనే చందాదారులుగండు.

ఇట్లు,

బొబ్బిలి. వి. ఆర్. సరస్వతి.

# దేశదిమ్మరి.

ఇంగ్లాండులో (South gate district council) యొక్క వార్షికోత్సవము చేయడము సందర్భములో ఒక బలిసిన యెద్దును పురజనోద్యానవనములో కోసి అక్కడనే పెద్దపెద్ద పెనములువేసి ఆఎద్దు మాంసపు ముక్కలను వేయిస్తారు. ఈ మహామహోత్సవాన్ని ఆ నగర ప్రజలందరు చక్కని దుస్తులు వేసికొని సంతోషంగా వచ్చిచూస్తారు!

నాగరక జాతి అని చెప్పుకొనేటటువంటి యీ ఆంగ్లేయజాతి యింకా యిటువంటి అమానుషమయినటువంటి ఉత్సవాలను సాగిస్తూవున్న సమయాన్ని ఇంగ్లాండునుంచి దిగుమతి అవుతూవుండే క్రైస్తవ మతాధికారులు, ఆంగ్లేయులు, 'భారతీయులు అనాగరికుల'ని యెలాగు చెప్పడానికి సాహసిస్తారో గదా!

***

అయా దేశముల ప్రధానమంత్రుల జీతాలు సంవత్సరము 1-కి యీ క్రిందవిధమున నున్నవి.

| దేశము. | సం॥ వేతనము. |
|---|---|
| మాల్టా ప్రధానమంత్రి | రూ. 9,450 |
| గ్రేట్ బ్రిటను ప్రధానమంత్రి | 67,000 |
| కెనడా ప్రధానమంత్రి | 52,250 |
| ఆస్ట్రేలియామంత్రి 1-కి | 10,800 |
| దక్షిణాఫ్రికా అధ్యక్షుడు | 16,000 |
| న్యూజిలెండ్ ప్రధానమంత్రి | 24,300 |
| న్యూ ఫౌండ్ ల్యాండ్ ,, | |
| ఉత్తర అయిర్లెండ్ ,, | 43,200 |
| ఐరిష్ స్వాతంత్ర్యదేశము ,, | 22,950 |
| జపాన్ ప్రధానమంత్రి | 16,200 |

పెద్దపెద్ద స్వతంత్రదేశాల ప్రధానమంత్రుల సంవత్సర వేతనాలే యీవిధంగా వున్నప్పుడు మన దేశంలోని రాష్ట్రీయ ప్రభుత్వంలోని స్థానిక శాఖామంత్రులకు యేడాది ఒక్కొక్కటికి 60 వేల రూపాయలు యెందుకు యివ్వాలి!

***

పోలో ఆటలాడే సమయంలో ఉపయోగించడానికి ప్రత్యేకపు గుర్రాలున్నాయి. ఆగుర్రాలు ఒక్కొక్కటి ఆరువేల రూపాయిలవరకూ వెలగౌతవి. అటువంటి గుర్రాలను మనదేశపు జమీందారులు తెప్పిస్తూవుండడము రెండుమూడు యేండ్లు వుపయోగించి కొరుచవుక మొత్తాలకు విక్రయించి క్రొత్తవి రపిస్తూవుండడము మామూలు అయింది.

ఒకయేడాదో యేడాదిన్నర క్రితమో వెంకటగిరివారు తమదగ్గరవున్న పోలో గుర్రాలను యిరవై వేల రూపాయలకు అమ్మేసి లక్షరూపాయల ఖరీదుచేసేటటువంటి పోలోగుర్రాలను దిగుమతి చేశారట, ఔను, మహానుభావులు!

***

గుంటూరులో జరిగిన ఆంధ్ర యువజన మహాసభాహ్వాన సంఘాధ్యక్షుడు కటికి నేని హనుమంతరావుగారు కులమత వర్ణ వ్యత్యాసాలు లెక్కచేయకూడదంటూ గంభీరోపన్యాసం యిచ్చి చివరను సభప్రారంభోత్సవాన్ని తిరుమల రావుగారు జరుపుతారంటూ "ప్రారంభోత్సవమును మొసలికంటి తిరుమలరావుగారు జరిపెదరు. వీరి విషయమై కూడ నేను చెప్పనక్కరలేదు. జగమెరింగిన బ్రాహ్మణుడు, మంచివక్త" అని సభికులకు తెలియపరచారు. వద్దని వీరు చెప్పిన కులతత్వానికే మళ్ళీ వీరు ప్రాముఖ్యత యిచ్చారు!

ఇదే కామోసు పప్పులో కాలువెయ్యడమంటారు.

మనదేశంలో-అందులోను మన తెలుగుదేశంలో యేదన్నా యిష్టంలేకపోతే అర్థములేనటువంటి అసహ్యాకరవిధాన్ని విమర్శ చేయడము మామూలయింది.

ఇదివరలో శారదాబిల్లుమీద ధ్వజమెత్తిన వొక ఛాందసపుపత్రిక 'శారదాబిల్లు అంటే పిల్ల పెద్దమనిషి కానిదే సీతూతురికి పెండ్లి చెయ్యకూడదు, ఋతుమతి ఆయ్యేవరకూ పిల్లను కళ్యాణం చెయ్యకూడదు అని నిర్బంధించే చట్టమన్నమాట' అని వ్యాఖ్యానంచేసి అతరువాత ఆబిల్లును హేళనచేస్తూ 'సమర్త అయ్యేవరకూ వివాహం చెయ్యకూడదనే దానికన్న పద్ధాలుగుయేళ్లు వచ్చేవరకూ బాలికలు సమర్తకాకూడదు అని శాసనం చేస్తే బాగావుంటుంది' అని వ్రాశాడు ఆపత్రికాధిపతి. యిటువంటి హేళనలు సహేతుకమో కాదోఅన్నవిషయం పాఠకులే నిర్ణయించవలయును.

... ... ...

ఇటువంటివే అక్కడక్కడ కనబడుతూ వుంటాయి. "బాల్యప్రేమ" అనే శీర్షిక క్రింద పోతుకూచి గంగాధరంగారు వొక కథవ్రాస్తూ శారదాబిల్లు సంబంధమయినటువంటి సంభాషణను భార్యాభర్తల మధ్యతీసుకువచ్చి యీవిధంగా మాటాడించారు. ఇది మంచికో చెడ్డకో తెలియడములేదు.—

"అవును కాని, మాటలోమాట, శారదాబిల్లంటే ఏమిటండీ."

"అటువంటి వడస్కా వన్ను, అది శారదాబిల్లుకాదు. శ్రాద్ధపుబిల్లు లేకపోతే సరదాబిల్లు. వివాహంతోటే ఏకంగా తర్వాతవి కూడ సరదాగాచేసి కొనేటందుకు సరదాబిల్లు మొగాడికి 18 ఏళ్లు ఆడదానికి 14 ఏళ్లు వస్తే కాని వివాహం చెయ్యకూడదట."

"వాళ్ళ కడుపుకాలా ఒకళ్ళయిష్టం ఏమిటి మనవాళ్ళకు పెళ్ళిళ్ళు చేసికోంటే? సమర్తాడినాక అమ్మాయిలకు పెళ్ళిళ్ళయితే బాగానే ఉంటుంది."

"బాగావుండకేమి. పిల్లతోబాటు దానికి పుట్టిన ఒకళ్ళు యిద్దరు పిల్లలనికూడా వరునికి కట్టపెడతారు. దీనికి గవర్నమెంటువారు కూడ ఒప్పుకున్నారు. మన హిందూ సాంప్రదాయాలలో వారు మార్పుచేయటానికి ఎవరో తెలియకుండా ఉంది."

***

ఆంధ్ర సభల్లో జరిగిన అవమర్యాదలు అంటూ కృష్ణాపత్రికలో కొన్నివిషయాలు ప్రకటింపబడ్డాయి. అవి నవ్వుపుట్టిస్తూ వున్నప్పటికీ యిటువంటివి జరిగినందుకు ఆంధ్రదేశం హృదయంలో దుఃఖిస్తుందని నానమ్మిక.

కాని యిటువంటి అవమర్యాదలు జరుగుతాయని చాలామంది అనుకున్నారు. ఆంధ్రరాష్ట్రీయ సభను ఆంధ్రమహాసభను జబర్దస్తీగా సాగించారు గుంటూరు జిల్లాలోని వొక పక్షంవారు. అటువంటి సమయంలో యిటువంటివి జరగడములో వింతయేమి!

***

తిరుచునాపల్లిలోని ఒక బాలికాపాఠశాలలో ఉపాధ్యాయస్థానంఅలంకరించినవొక దుమార్గుడు 9 యేండ్ల బాలికమీద దౌర్జన్యం చేశాడు. న్యాయస్థానం యెదటకి యీడ్వబడ్డ అతనికి రెండు నెల్లశిక్ష విధింపబడెను. ఆ న్యాయాధికారి మహానుభావు డెవరో కాని యింత సూక్ష్మంగా వదిలాడా మూర్ఖుణ్ణి. తరవాత యింకొక కోర్టుకు అపీలు చేయగా ఆ న్యాయాధికారి ఆదుర్మార్గునికి ఆరు యేండ్ల కఠినశిక్ష వేశాడు.

—అగ్నిహోత్రుడు.

# ప్రాచీనాంధ్ర ప్రశస్తి.

శ్రీ వరహాగిరి వేంకట జోగయ్యపంతులు

ఆంధ్రులు బహుప్రాచీనులు. వీరు అన్నివిధములగు కార్యములందును ప్రముఖులై సర్వవిద్యలయందు పాండిత్యము గలిగి ప్రపంచమునగల యన్ని పనుల యందును వన్నెకెక్కిరి. వారి ప్రఖ్యాతి మిక్కిలి పురాణగ్రంథములగు ఐతరేయ బ్రాహ్మణము, శ్రీమద్రామాయణము, శ్రీమహాభారతము, అశోకుని శాసనము మొదలగు వానిలో ప్రశంశింపబడినవి. ఈ దేశములోని గొప్ప విస్తీర్ణమగు ప్రదేశ ములపై బహు శక్తియుక్తులతో వీరు పూర్వకాలమున రాజ్యముచేసినట్లు చరిత్రల వల్ల తెలియుచున్నది. అశోకుని మరణానంతరము అనగా క్రీ॥ పూ॥ 23[illegible] సం॥లో రాయశముఖి శాతవాహనుడు అను నొక యాంధ్రుడు ఈదేశమందలి స్వతంత్ర రాజులలో నొకరనియు, వీరు అనేక ప్రదేశములపై దండెత్తి, జయముగాంచి రనియు, వారిరాజ్యము మగధదేశమువరకుగూడ వ్యాపించి యుండెననియు చరిత్ర కారులు వ్రాయుచున్నారు. క్రీ॥ పరమగు 4, 5 శతాబ్దములలో యీ దేశమేలిన పల్లవులును, చాళుక్యులును ఆంధ్రులే. 14, 15 శతాబ్దమందు విలసిల్లిన విజయనగర సామ్రాజ్యమునకు ప్రభువులు మన ఆంధ్రరాజులే. ఆంధ్రుల యుద్ధచతురతయును, శౌర్యగుణాతిశయములును పూర్వమందే గాక యిటీవల జరిగిన యుద్ధములలో గూడ జూపినట్లు చరిత్రకారులు వ్రాసిరి. బొబ్బిలి ముట్టడిలో ఫ్రెంచిసేనానాయకు డగు బూసీగారి గుండె చెదురునట్లు వెలమసేనానాయకులగు ధర్మారావుగారును, వారిక్రింద బోరాడిన అంధ్రవీరులును జేసిన యుద్ధమందు జూపిన శౌర్య యుద్ధాతి శయములు శ్లాఘ్యములు. యుద్ధమందేగాక శాంతికాలములలో జరుగు శిల్పము, చేతి పనులు, వాణిజ్యము మొదలగు వృత్తులందుగూడ వీరు ఘనతకెక్కిరి. ఓడలు గట్టు టలో వీరు 3000 సం॥లకు పూర్వమే అరితేరిరి. వీరు నిర్మించిన ఓడలు చాలవిశాల ముగా నుండెననియు, 3000 మంది ఒక ఓడయందు ప్రయాణము చేయదగు సదు పాయములతో ఓడలు కట్టబడుచుండెననియు, ఈ ఓడలపై సుగంధ ద్రవ్యములు వస్త్రములు మొదలగు సరకులను వర్తకులు సిరియా, ఈజిప్టు మొదలగు దేశము

లకు గొంపోవుచుండిరనియు చరిత్రలవల్ల స్పష్టపడుచున్నది. ఇదిగాక సముద్రతీర మున నివసించు ఆంధ్రులు ధైర్యసంపన్నులగు నావికులని బౌద్ధ జాతకము మొదలగు పురాతన గ్రంథములలో వ్రాయబడి యున్నది. శిల్పనిర్మాణము, వస్త్రము మొదలగు పారిశ్రామికములయందు వీరి నైపుణ్యము లోక విదితము. వస్త్ర పరిశ్రమ అందలి నైపుణ్యము, వ్యాపారము అత్యుచ్ఛస్థితి నుండెను. క్రీస్తు పుట్టిన 75-వ సం॥ర "ప్లీని" గారను గొప్ప బాటసారి ఐరోపా దేశములోనికి దిగుమతియగు వస్తువులలో హిందూ దేశము నుండి వచ్చు మజలిన్సు కాలికోల విషయమై శ్లాఘ్యముగా వ్రాసిరి. ఢాకా, బందరు మజలినులు అగస్టస్ సీజరు చక్రవర్తి గారి అంతఃపురమునందుగల గొప్ప చిత్రపటములను అలంకరించుట కుపయోగించుచుండిరి. బంగాళా దేశీయులు గొప్ప చక్రవర్తులకు కానుక లిచ్చుటలో ఈ మజిలీనులను ఇచ్చుచుండిరి. మన దేశము వస్త్ర పరిశ్రమలలోను, సన్నవస్త్రముల నిపుణత లోను యెంత ఉచ్ఛస్థితి నుండెనో యీక్రింది యంశమునుబట్టి తెలియగలదు, "మహమ్మదు అలీబేగ్" అను పరిష్యా రాయబారి హిందూదేశమునుండి స్వదేశమునకు బోవుచు పెరిష్యన్ చక్రవర్తికి మణులతో పొదుగబడిన టెంకాయ నొకదానిని బహుమానముగ కొనిపోయెననియు, దానిని పగులగొట్టిజూడ, అందు 60 గజముల పొడవున నొక తలగుడ్డ, యిమిడి యుండెననియు, నయ్యది చేతితో తాకబడుటకు గాని కంటితో సరిగా జూచుటకు గాని వీలులేనంత సున్నితముగ నున్నదనియు టెవిర్నీయరుగారు చెప్పియుండిరి.

చిత్రపటములు వ్రాయుట యందును రంగులు కలుపుటయందునుగూడ ఆంధ్రులు ప్రపంచ మంతటియందును పేరుపొందిరి. ఆంధ్రులు మొదలగు మన దేశీయులు శతాబ్దముల క్రిందట ఢిల్లీ, ఆగ్రా మొదలగు ఉత్తర హిందూస్థానములో గల కోటలలోను నవాబుల సభాస్థానములలోను వేసిన చిత్రపటములును, ఇప్పుడు ఇటలీ మొదలగు దేశములనుండి వచ్చి వేసిన గొప్ప చిత్రకారులయొక్క చిత్రపట ములతో పోల్చి చూచిన హైందవ చిత్ర పారిశ్రామికులయొక్క పనితనము వ్యక్తమగుచున్నది. యీకాలమందు గూడ కీర్తిశేషులగు ఆంధ్రులలో నొకరగు దామెర్ల రామారావుగారి వివిధ చిత్రపటముల విషయమై యీ సందర్భమున నిందుకు ముఖ్యముగా చెప్పవచ్చును.

మన హైందవ శిల్పిశాస్త్ర చతురత దక్షిణహిందూస్థానమందలి దేవాలయ కట్టడములోను ప్రపంచమందలి అద్భుతములలో నొకటిగ నెంచబడు "తాజ్ మహాల్" లోను వ్యక్తపడుచున్నది. భాషా పాండిత్యములో మన ఆంధ్ర కవులును, గ్రంథకర్తలును ఇతరదేశ పండితులతోను చదువదగు గ్రంథకర్తలతోను పోల్చిన, వెనుదీయరని నిశ్చయముగ జెప్పవచ్చును.

---

# విదేశములందుండు భారతీయుల జనసంఖ్య.

---

ఇండియన్ రెవ్యూలోని ఈ క్రిందిలెక్కలు విదేశములందుండు హైందవుల యొక్కయు, లేక ఆసియాఖండవాసుల జనసంఖ్యలై యున్నవి.

| దేశము పేరు. | జనాభా. | | జనాభాజరిగిన సం॥ |
|---|---|---|---|
| బ్రిటీషు సామ్రాజ్యము— | | | |
| సింహళము | 820,000 | హైందవులు | 1926 |
| బ్రిటీష్‌మలే | 660,000 | | 1926 |
| హాంగ్‌కాంగ్ | 2,555 | | 1911 |
| మారిటస్ | 264,527 | | 1121 |
| సెస్సిల్సు | 332 | | 1911 |
| జిబ్రాల్టర్ | 50 | | 1920 |
| నైగెరియా | 100 | | 1920 |
| కెన్యా | 26,759 | | 1926 |
| ఉగెండా | 5,604 | ఆశియావాసులు | 1921 |
| న్యాసలాండ్ | 515 | | 1921 |
| జాంజబార్ | 12,841 | | 1921 |
| టాంగ్‌నీకా | 9,411 | | 1921 |
| జమైకా | 18,401 | | 1922 |
| ట్రినిడాడ్ | 121,420 | | 1921 |
| బ్రిటిష్‌గయానా | 124,938 | | 1921 |
| ఫిజీద్వీపములు | 60,634 | | 1921 |
| బసుటోలాండ్ | 179 | | 1911 |
| స్వేజిలాండ్ | 7 | | 1911 |
| ఉత్తర రోడీషియా | 56 | ఆసియావాసులు | 1921 |
| దక్షిణ రోడీషియా | 1,250 | ,, | 1921 |
| కెనడా | 1,200 | | 1920 |
| ఆస్ట్రేలియా | 2,000 | | 1922 |
| న్యూజిలెండ్ | 696 | | 1921 |
| నెటాల్ | 141,336 | | 1921 |
| ట్రాన్స్‌వాల్ | 13,405 | | 1921 |
| కేప్‌కాలనీ | 6,498 | | 1921 |
| ఆరంజి ఫ్రీస్టేట్ | 100 | | 1921 |

బ్రిటిష్ సామ్రాజ్యములోని మొత్తం 2,294,724.

ఇతరదేశములు:—

| | | | |
|---|---|---|---|
| అమెరికా | | | |
| సంయుక్తరాష్ట్రము | 3175 | ఆసియావాసులు | 1910 |
| మెడగాస్కర్ | 5,272 | ,, | 1917 |
| రియూనియన్ | 2,194 | | 1921 |
| డచ్చి ఈస్టు ఇండీస్ | 50,000 | హైందవులు | |
| సూరినామ్ | 34,957 | | 1920 |
| మొజాంబిక్ | 1,100 | ఆసియావాసులు | తెలియదు |
| పర్షియా | 3,827 | | 1922 |

విదేశములలోని మొత్తం 100,525

సముద్రములు దాటియున్న వారందరి

మొత్తము 2,395,248

# నివాళి —

['ప్రణయ లాంఛన' మనే కావ్యమునుండి కొని ఘట్టాలు.]

(శ్రీ పి. అన్నాజీశర్మ.)

వలపులొలికెడు మధుమాస వాసరమున
ప్రేమ తనివార తొలిముద్దు పెట్టుకొనుచు
నీకృపా భాగ్యమున పులకీకృతాంగ
పారవశ్యమ్మునన్ నేను పొందినాను.

నీదుకోర్కెలు పండించు నిశ్చయమున
లలితగతులను నీబాటలనుకరించ
లేకపోయిన తిరిగి రాకూడదనుచు
మాటపట్టింపుతో ప్రయాణించినాను.

నీ విధము చూచుకొని త్రపాన్వితుడ నౌచు
గుండె వెతలంచు మేనెల్ల గుమిలిపోవ
ఏసముద్రాల నడుమకు నేని విసుగు
నిలకడలు లేక నే బ్రయాణించినాను.

భూమి కదలంగ దేశాల పోకబోవ
వెతలబడకుండ శిగపూవు వాడకుండ
నీ పవిత్ర పదాబ్జ సన్నిధిని నిలచి
చెలియ! నీప్రేమమూర్తి రక్షించినాను.

మోతకున్ మించు భారమ్ము నొదలబడి
నా శుభమ్ము సుఖమ్మున నారతమ్ము
విస్మరించుచు యన్యాయ వృత్తిమెలఁగఁ
ఏమనగ లేక తిరిగినే బ్రయాణించినాను.

మోహాన విముగ్ధ రూపమ్ము మించు నన్ను
చల్లనై యున్న నా హృదబ్జమ్మునందు

క్రమ్ముకొనుగాఢ సంతమసమ్ముతోడ
నీవు మెచ్చుకున్నను నే నివాళించినాను.

నాయెడను నీవమూల్య గానంబువవుట
నా మనోభావ మంతయు నిన్ను గూర్చి
గీతములబాడి నామనఃక్లేశమంత
బాపుకొందును నీ పుణ్య వాసరమున.

పాటతో వికసించిన ప్రసవములతో
యీ మహానంద పులకిత ప్రేమపూజ
నేను విధి విధానంబుగా నే యొనర్తు
భూతి కల్యాణధామ మీ పుణ్యవేళ.

ప్రణయభావాతి మధుర విశ్రాంతికొరకు
నీపదాంచల మంటినే కొలుచుచుందు
దేవి! క్రొందేనె లొలుకు నీదివ్యగీతి
జాలువార్తు యీ మంజులోషస్సువేళ.

ప్రాయపు టెడంద ప్రణయాశయాలు కలియ
పూర్వ వర్షాలలో నెంతో పొలుపుమీర
విశ్వసృష్టికతీతమౌ విపుల పదము
లందు చెయిచెయి మలచుచు నరిగినాము.

లేత ప్రాయంపు టెదలలో పూత వలపు
లొకరి కొకరము స్వేచ్ఛ పెంచుకొనుచుండి
యెంత యుప్పొంగి యెగిరిపోయితిమొ నాడు
అంతకంత నధోగతి యయ్యెనేడు.

ఉదయ రక్తిమ దీపించు చెదలు గలియ
కొలది కొలదిగ సన్నెర్రతి మొలుచు నపుడె
కలుష దైవమ్ము మన కిర్వురకు లతాంగి!
వలపు బంధాల కార్శ్య మొబ్బంగి తెచ్చె!

అను దినమ్మును వికసించు నాత్మసార
మిలను దీపించునం చెంతో కులుకుచుండ
నాదు జీవాలు రగిలించి నన్ను వొదలె
కఠిన విధికంటికేలో యింతగ సుషుప్తి

ప్రణయ సామ్రాజ్య పాలనా చణుడవయ్యు
కుసుమ సుకుమార తనులత లసిమసంగ
ప్రేమమూర్తులమైన మమ్మొడలు జేసి
తింత నైరాస్య మెందుకోయీ మహాత్మ!

---

## నిర్యాణము.

---

పశ్చిమ గోదావరిజిల్లా హుజూరు శిరస్తాదారు వారగు శ్రీవేపా కామేశం పంతులు బి. యే. గారి సతీమణి నిర్యాణము.

సానుభూతి.—

ఏ మహాసాధ్వితా నెవ్వేళ మదిలోన
భగవంతు ధ్యానించి ప్రణుతిగాంచె
నే మహాసాధ్వితా నెల్ల వేళల యందు
పతిసేవనే యెంచి ప్రతిభగాంచె
నే మహా సాధ్వితా నెనలేని కరుణతో
భృత్యవర్గంబును ప్రేమ నేలె,
నే మహాసాధ్వితా నెనలేని, సుగుణ సం
పదతోడ విలసిల్లి ప్రతిభగాంచె,
తే॥ గీ॥ నట్టి "కామేశు సతి" నయో! యక్కటకట
పిల్లలును భర్తయును దుర పిల్లుచుండ
ముప్పదేండ్లు దాటకమందు మూర్ఖతగను
మృత్యు దేవత! గొనిపోవ మేలహానె?
శా॥ ఏయే వేళల నేదికోరినను తా నెచ్చోట సద్భక్తితో
నాయా వేళల కూర్చి, "భర్తకతియా
యానందంబునున్ కూర్చు తే
సాయంబౌ పరలోకమంద"నుచు తా
సంతోషమున్పొందియే
మాయల్ చేయక కీర్తిగాంచె నహహా!
మానంబెతానెంబెగా!

ముళ్లపూడి నాగేశ్వరరావు.

# కళ — ప్రబోధము.

శ్రీ హరీంద్రనాథ చట్టోపాధ్యాయ.

నాకు కళ అనగా ప్రబోధము. కళ ప్రబోధానికి విరుద్ధము కాదు. ప్రబోధము అనగా ఏమి? ప్రబోధము అన్నప్పుడు సంకుచితమైన జాతీయ ప్రబోధమని నా అభిప్రాయం గాదు. నా ప్రబోధము సర్వకాలాబాధితమును శాశ్వతమును నగు ద్రవస్వరూపము. దానికి ఎల్లలుగాని సరిహద్దులుగాని లేవు. క్షుద్బాధ దానికి మాతృభాష. అట్టిది నా ప్రబోధము. కళనుగురించి మాట్లాడే వారంతా సౌందర్యాన్ని గురించి పల్కుతారు. సూర్యోదయాన్ని గురించి, సూర్యాస్తమయాన్ని గురించి వర్ణించి వర్ణించి విసుకెత్తడం లేదా మనకు? ఎప్పుడూ పక్షుల్ని గురించి, పక్షుల గానాన్ని గురించి వ్రాసి వ్రాసి సిగ్గుపడడం లేదా? అనాకారాన్ని కురూపిత్వాన్ని గురించి ఆలోచించారా? అది మీ కండ్లకు పొడగట్టరా? ఖడ్గమృగాన్ని గురించి ఎన్నడైనా మీరు వ్రాశారా? వధ్యశాలకు కొనిపోయే పశువు పడు ఆవేదనను గురించి రాశారా? శిశువుయొక్క ప్రక్కటెముకల దంతధావళ్యాన్ని గురించి ప్రశంసించారా? మరేవిటి రాశారు? మీరు వ్రాయబోవు నాటకాల కివి కథావస్తువులు కావా? ఈవిషయాలన్నిటినిగూర్చి చదివి, అనుభవించి తెలుసుకోనండి! బయటనున్న పరితాపంలో నిండా మునిగి తేలండి! కన్నీటి కాలువలో ఈవిచారాన్ని గొంతుకబట్టతాగండి! పిమ్మట యిండ్లకుపోండి! "మొదటితరగతి రైలుబండిలో తల్లో చక్కటి రోజాపువ్వులు తురుముకొన్న ఒక స్త్రీ..."ని గురించి వ్రాయకండి! ఆవిడ అలా సుఖంగా, అనాయాసంగా ప్రయాణం చేయడానికి అనుకూలంగా ఆ రైలును నిర్మించిన కోట్లకొలది కూలివాండ్లను గురించి రాయండి!

నాటక కళకు సంబంధించినవారు ఇక్కపైన ఆచరణలో పెట్టబొయ్యే కార్యక్రమం ఏమిటి? మీలో సంసిద్ధులుగా వున్నవారు, తెలివితేటలు, ప్రజ్ఞావిశేషాలున్నవారు నట సంఘాలను బయలుదేర దీయండి. గొప్ప ప్రబోధం, ప్రచారం చేయాలను మహోద్దేశంతో బయలుదేరే ఈ నటసోదరలకు నాస్వాగతం.

# శ్రీ శ్యామలాస్తవము.

శ్రీ. డి. రామమూర్తి పంతులు.

శా. క్షీరాబ్ధిన్ రతనంపు దీవియఃపయిన్ జెల్వొందు నాబిల్వకాం
తారన్యస్త సురద్రుమాన్వృత లసత్కాదంబసూనాటవిన్
గారామార సురాంగనాలితనై నానావినోదక్రియా
వారమ్మందునఁ దేవి యాడుదుగదంబా! నీవు శ్రీశ్యామలా!

మ. మెఱుఁగుందీవియ గుంపుతో నెసఁగునా మేఘంబుచందాన నా
భరణాలంకృతమై మనోజ్ఞమయి దివ్యజ్ఞాన సందీప్తమై
దురితౌఘాపహరంబునై సకలజంతుస్వాంత సంతోషమై
వరదంబై చెలువొందు నీప్రతిమనే భావింతునో శ్యామలా!॥

మ. హృదయానంద రసప్రసార కవితా శృంగారలీలాస్పదుల్,
విదితాశేష దిశాంగనాకుచతటీ విభ్రాజితోద్యద్యశుల్,
మదశత్రుప్రకరేభ సింహములు భామాచిత్త పంచాస్త్రుల
భ్యుదయానందనిధుల్, భవన్మహితమంత్రోపాసకుల్, శ్యామలా!॥

మ. అఱుఁగన్ వచ్చు యతీశ్వరుండగుచుఁ దాయజ్ఞోపవీతంబులన్
బెఱుకన్ దీసి, వచింపవచ్చును మహావేదాంతమార్గంబులన్,
బరమేకాని యిహంబు నొల్లనని చెప్పన్ వచ్చునేగాని తాఁ
బరదారిన్ బడుచుండు బుద్ధియొకఁడే విధ్వస్తమై శ్యామలా!॥

మ. భవదీయాదర భావమేరిపయినం బాటిల్లు నవ్వారికే
యవియుం జేటొనరింపఁజాల వచలంబై వానకుంగొండ య
ట్ల విరాజిల్లుచు వారి మానసము కష్టంబైన మేలైన నొ
క్క విధానన్ గనుపట్టుచుండునుగదే! కాత్యాయని! శ్యామలా!॥

మ. జనముల్ మెచ్చఁగ ముక్కుమూసికొని నిష్ఠాతత్పరుల్ వోలె మం
తనమందెంతటి ఘోరకృత్యములనైనన్ జేయనూహించు దు

ర్దినసందోహమునందుఁ జేరెదు ననున్ సైరించి సన్మార్గవ
ర్తనుఁగావింపవె పుత్త్రిపై నలుక చెందన్ న్యాయమే? శ్యామలా!॥

మ. కలుముల్ గల్గినచో స్మరింపరెగదా కాసంతయున్ దైవమున్
సిలుగుల్ చెందినఁ దిట్టుచుందురు విధిన్ జేటొంచకజ్ఞానులా
కలుముల్ వేములు పూర్వకర్మ పరిపాకప్రాప్తులం చెంచరే
మొలకన్ నాటిన నాఫలంబెకదవే? పొల్పారునో శ్యామలా!॥

మ. ఆరూఢస్థితిఁ బెక్కురూపులయి దైత్యానీకముం ద్రుంచి మున్
బేరున్ వాసినిగాంచు నీబిరుదునన్ బీడించు క్రూరాత్ములన్
ఘోరాకారులఁ గామరూపుల విపత్కృ రామరారాతులన్
బీరంబూడ్చి తిరంబుగానిలువవే! ప్రేమాంబుధీ! శ్యామలా!॥

మ. అరిషడ్వర్గములం జయించి మమకారాదుల్ విసర్జించి ము
ష్కరపంచేంద్రియ వృత్తిమాన్పి యచలజ్ఞానంబు దీపింపయో
గరతిన్ భృంగిమునీంద్రు లెప్డు హృదయాకాశాంతరాళంబున
దరయంజాలెదు పెన్వెలుంగ! జగదంబా! పావనీ! శ్యామలా!॥

మ. ఫలమైనం జలమైనఁ బుష్పమయినన్ బత్త్రాంకురంబైన ని
శ్చలతన్ ధ్యానమైన మంజుల వచస్సందోహమే నిచ్చువా
రలకే లాభముగోర కిచ్చెదు వరవ్రాతంబు లెన్నే మహా
త్ములకల్ముల్ పెరవారికేకద సదా భోజ్యంబులో శ్యామలా!॥

మ. తినఁగట్టన్ శయనింపలేమి నయినన్ దీవ్రజ్వరంబందినన్
జననీబాంధవ పుత్త్రమిత్త్రవనితాసందోహముల్ వాసినన్
తనువున్ బ్రాణసమీరమున విడువనున్నన్ గాని నైచ్యంబునం
దున బుద్ధిన్ జొరనీఁడు మానధను డన్యాసప్రజ్ఞదా! శ్యామలా!॥

చ. చినచిన నీటికాలువలు చేరుచునుండును పెద్ద కాల్వలం
దున; మఱి పెద్దకాలువలు దొడ్డనదిం గలయంగ, నన్నదుల్
జనెదు మహానదిం బడఁగ సాగర సక్తములౌ మహానదుల్
మనుజులు నిల్పి విత్తతరుమందుట నైజముగాదె శ్యామలా!॥

చ. చిగిరించి పూఁచి కాఁచి ఫలసిద్ధి వహించిన భూజరాజిపై
కెగసెడి కోర్కి నన్యములనే గణియింపగ బోవుచుండఁగా
ఖగకులమెప్డు మానవులుఁ గల్గినవారినె యాశ్రయింతురే
వగబిగిసేని నైజముగ బ్రాణికిదేగద స్వేచ్ఛ శ్యామలా!॥

శా. తక్కుం గల్గిన భూమిజాలములలోఁ దానెంతయుం బెద్దయై
నిక్కన్నిక్కిలి సాలమంట కొనఁగా నింగిన్ జగత్ప్రాణుఁడా
యుక్కుం డక్కుఁగొనండె జీవునకు గర్వోద్రేక మెచ్చఁదనన్
జక్కాడంగ దదాప్తుఁడే దలపడం జాలుంగదా శ్యామలా!॥

శా. ఆకాశంబున నెన్నియోగతుల దూపై యేపుదీపించి యం
దే కన్పట్టకపోపు మబ్బులటు లెన్నేకాంతులుద్భూతమై
యాకారంబు వహించి వ్యాప్తిగని మాయంబౌను డెందాననీ
చీకంకేటికి నిర్వకారణగన శ్రీనింపుమో శ్యామలా!॥

## "ఆనందబోధిని నామమును సార్థకముచేసికొన్నది"

జొబ్బిలి, 8-7-1931.

ఆర్యా, వందనములు; మీరు పంపిన యీనెల "ఆనందబోధిని" అందినది. వందనపూర్వకంగా అందుకొంటిని. ఆనందబోధిని అనే తన సార్థక నామమును పత్రిక సార్థకము చేసుకొనియున్నది. ఆనందమగు విషయములచే పత్రిక మమ్ము ఆనందవార్థినోలలాడించినది. ఎన్నిసార్లు చూచి చదివినను యింకను చదువవలెననియే యున్నది. వ్యాసములు చాల ప్రశంసనీయములై యున్నవి. ఆనందబోధిని దినదినాభివృద్ధినందుగాక యని దైవమును ప్రార్థించుచున్నాను.

ఇట్లు:
ఆనందబోధిని శ్రేయోభిలాషి
పి. కొండయాంబ.

# పొలిమేరగాంధి అబ్దుల్ గఫూర్ ఖాన్.

నేడు కాంగ్రెసు అధికారమునకు పొలిమేర పెట్టనికోటయై, కరుకుతనమే నైజముగ గల్గియు మహాత్ముని శాంతి సందేశామృతము కడుపార గ్రోలి మహా శాంతమూర్తియై "పొలిమేర గాంధి" యని మారుపేరు వడసిన ఖాన్ అబ్దుల్ గఫూరు ఖాన్, పెషావరువాసి, శ్రీమంతుడగు పఠాను నాయకుని పుత్రుడు. ఈతడు మొట్టమొదట యొక మిషన్ హైస్కూలులో విద్య నభ్యసించెను. అపుడాతనికా పాఠశాలాధికారియగు తెల్లదొర త్యాగ ధైర్యసాహసము లాదర్శములాయెను. బడివిడువగనే, పెద్దల బలవంతమున సైన్యములో నొక యుద్యోగమునకై దరఖాస్తుచేసెను. పఠాను; శ్రీమంతుని కుమారుడు; పటాలమున చేరెదనన్న కాదను వాడెవ్వడు? వెంటనే దరఖాస్తు మంజూరాయెను. అవుడా మిలిటరీ దడబిడలు, కుర్రతనముననున్న గఫూరు ఖానునకు అకర్షణీయముగ నుండెను. అప్పటిలో సిమాజామాలో మహా మెహర్బానీగా, ఆంగ్లేయునితో సరిసమాన ఫాయిగా బ్రతుకవలయునని అతని ఆదర్శము. అట్టిది సైన్యమున చేరిన వీలని కొందరతనికి చెప్పిరి. కాని యొకసారి డతని బందుగు నొకని సైనిక శాఖలోవానిని చూడవెళ్లగా, అబందుగు నొక ఆంగ్లేయుడు, ఆతనిక్రింది యధికారియే, దుర్భాషలాడి తూలనాడుట ప్రత్యక్షముగజూచి, 'ఛీ'యని రోసి, ఆ సైనికోద్యోగమున ప్రవేశింపకుండగనే విరమించెను.

పిదప బంధువులు, హితులు ఆంగ్లదేశమునకు జని ఇంజనీయరింగు పరీక్షకు చదువుడని సలహానిచ్చిరి. కాని ఆతనితండ్రి సముద్రయానమునకు సమ్మతింపక పోవుటచే నదిజరుగలేదు. అపుడాతనికి సోదర దేశీయులకు సేవచేయుటవసరమనియు, వారిలో విద్యావ్యాపనము గావించి మూఢనమ్మకములు నిర్మూలింపవలయునని తలంపు కలిగెను. అంతనా ప్రాంతము నెల్లెడల విరివిగా విద్యావ్యాపనము గావించు పాఠశాలల నెలకొల్పెను.

యుద్ధకాలమున విద్యాలయముల నన్నిటిని బలవంతమున మూయించి దానికి సంబంధించిన పలువుర నరెస్టుచేసిరి. దానితో సింహకిశోరమున క్రాగ్రహమూ జనించెను. ఇంతలో యుద్ధవిరామమును, రౌలటు శాసనాందోళనమును రాగా ఈతడు మహాత్ముని శిష్యవర్గమున చేరి ఆ ఆందోళనమున పాల్గొనెను. ప్రభుత్వము వారినెట్లు భరింపగలరు? వెంటనే ఖానును ఆతని తండ్రిని మరికొందరిని అరెస్టుచేసి బేడీలు వేసి ఉంచిరి. దీనితో ఖాన్ ప్రభృతులకును, ప్రభుత్వమునకును భేదాభిప్రాయములేర్పడెను. ఇంతలో 1921 సం॥పు సహాయ నిరాకరణ పోరాటము సంప్రాప్తించెను. ఖాన్ తన స్వంత పరగణాయగు చార్సడాలో యొక పాఠశాల నెలకొల్పి అందు వడుకుట నేయుటకూడ నేర్పించెను. మరల ప్రభుత్వమువారీయన నరెస్టుచేసి మూడు సంవత్సరములు శిక్షించిరి.

నిన్న మొన్నటి శాంతిసమరమున మరల నీతడు ప్రవేశింపగా, తిరుగ శిక్షింపబడెను. వీరి సైన్యముపేరు "ఖుదై ఖిద్మత్ గారులు" దీనియర్థము, భగవత్కింకరులు. ఈయన మొట్టమొదట "వాలంటీయరు" అను ఆంగ్లపదము వాడుట కేవగించి, ఏదైన సరియగు అరబ్బీ శబ్దమునకై ప్రయత్నించెను. పలువురు వివిధపదముల పేర్కొనిరట గాని, అవి యేవియు నచ్చక తుదకొక మిత్రుడు సూచించిన ఈపేరునే తన సైన్యమునకు నామకరణముగ నేర్పరచెను. ఉడుపులు, మాసిపోకుండ రంగువేయింపదలపగా నొకడు ఎర్ర రంగు సూచించెనట. అదియే ఖాయమయ్యెను. తుదకా నామధేయములు అయుదుపులును, అచటి ప్రజలలో మహత్తరమగు నావేశమును భక్తివిశ్వాసములను చేకూర్చినవట. ఈ "భగవత్కింకరులు" సేనలో చేరునపుడు ఖురానుముట్టి "త్రాగుడు, దౌర్జన్యముల మానుదుమనియు, సోదర మానవుల తనతో సమానముగ చూచుకొందుమనియు ప్రమాణము చేయుదురట. ఈప్రమాణ ఫలితముగ పచ్చిరక్తము త్రాగి పరవళ్లు త్రొక్కు పఠానులు ఎంతటి శాంతమూర్తులైరో గఫూర్ ఖాను పల్కులలో తెల్పుదును:---



"మా ఖుదై ఖిద్మత్ గరులు ఎచ్చటనయిన దౌర్జన్య మొనర్చిరని ప్రభుత్వమును తెలుపుమనుడు. వారికి గల్గించిన యుద్రేకము భరింపరానిదే యయినను మావారు తుదివరకు శాంతముగనే యుండిరి. వివస్త్రునిచేసి బెత్తముతో బాదుచు తన్నవమానపరచిన నపుడు పటాను బిడ్డ నిగ్రహము పూనుట తక్కువ సమాచారముకాదు. గత సంవత్సరమున ఇట్టివెన్నియో జరిగెను. అయినను ఒక్క పఠాను వీరుడైనను ప్రతీకారముగ వ్రేలైన యెత్త లేదు. ఇది అత్యద్భుత సన్నివేశముకాని వేరు కాదు. ఈమహత్తంతయు మహాత్మునిది. ఆయన ఆజ్ఞలను, తదితర రాష్ట్రముల కన్న నెక్కువగ మారాష్ట్రమున భయభక్తులతో పాలింతురు. నా చార్సడా పరగణాయందు దుర్భర పరిస్థితులలో అణుమాత్రము దౌర్జన్యమైన లేకుండ పికెటింగు సాగించితిమి."

ఈయన యిటీవల బార్డోలీ ఆశ్రమమునకు వచ్చినపుడు అచటి మహాత్ముని శిష్యులొకరెన్నాళ్లీ శాంతము నిల్చునని రెచ్చగొట్టినపు డాతడుద్వేగముతో నిట్లు నుడివెను:—

యావద్భారత దేశమునను మహాత్మునికి మేమే నమ్మిన బంట్లమగుదుమని చెప్పగలను. మేమెంతటి కష్టము భరించుటకైన సంసిద్ధులము. మహా

త్ముడు త్వరలో మా ప్రాంతములకు వచ్చి స్వయముగా స్థితిగతుల నరయవలయును, వారు స్వయముగా మా ప్రాంతములలో పరిచయము గావించుకొని తమ ఆదర్శముల ప్రబోధింపవలయును. పిదప ఆంగ్లో హైందవ పత్రికలు క్రమముగా తమ యుద్యమమంతయు దౌర్జన్యమునకు దిగునని వేయు అపవాదముల నిరసించుచు మరల నిట్లు నుడివెను:

"దౌర్జన్యరాహిత్యము నాకు మతధర్మమే. ఈశ్వరకృప యెట్లున్నదో? నారాష్ట్రమున దౌర్జన్యమెన్నడును తలయెత్తకుండ చేయవలయునని యున్నది. మా పేరు ప్రతిష్ఠల మాపుచేసిన రక్తపాత యుద్ధముల మూలమున కలిగిన నష్టకష్టములు మాకే బాగుగ నెరుక. మా సైన్యమున నే కావలసినంత దౌర్జన్యమున్నది. దౌర్జన్య రాహిత్యమున తర్ఫీదునందుట మాకే అవసరము. మరియు పఠానులు హేతువాదమునకు ప్రేమపాశములకు లొంగరా? మీరాతని (పఠాను) హృదయ మాకర్షింప కలుగుచో మీతోడ నరకమునకైన నడుచును; బలవంతమున స్వర్గమునకైన నీవాతని త్రోయజాలవు. పఠానుని ప్రేమబంధ మట్టిది నేను పఠానులకు "ఇతరులు మీయెడ నెట్లు మెలగ దలంతురో అట్లే వారియెడ మెలంగుడు" అను ధర్మసూత్రము బోధింప దలంతును. అయినను నేవిఫలుడనై, నారాష్ట్రమున దౌర్జన్యము చెలరేగవచ్చును. అపుడు ధర్మము నాకు విరోధమయ్యెనని సంతృప్తి పడుదును. కాని అందరకన్నను నా జనుల కెక్కువ అవసరమగు శాంతి ధర్మమందలి నావిశ్వాస మణుమాత్రము చలింపబోదు" మంటిలోనుండియు మహాత్ముడు మహావీరుల పుట్టింపగలడని అన్న గోపాలకృష్ణగోఖలే గురువాక్య మందెంత సత్యమున్నది!

# విచిత్ర వార్తలు.

బిడ్డలు సరియయిన రీతిని నవ్వుటకు పుట్టిన 65-వ దినమున ప్రారంభమగునని చెప్పబడియున్నది.

* * *

1929-వ సంవత్సరములో బ్రిటీషు రైల్వేలలో పనిచేసిన ప్రతి 33 మందిలో ఒక్కని వంతున మరణించినటులుగ లెక్కలవలన తెలియుచున్నది.

* * *

గత వత్సరములో బాలికలకన్న బాలురే యెక్కువమంది ఇంగ్లాండు దేశములో జన్మించిరి.

* * *

ఇటీవలనే కనిపెట్టబడిన (Fuel oil) అను తైలము వెలగాలను 1-కి 0-4-0 అణాలు. పెట్రోలునకు బదులు యీ తైలము నుపయోగించి నడవుట కనువగు విమాన మిపుడు తయారగుచున్నది.

ఉగాండా దేశములో సైకిలు 1-కి 5 షిల్లింగులు లైసెన్సు ప్రభుత్వమునకు చెల్లింపవలయును ఈ లైసెన్సు మూలమున ఆప్రభుత్వమునకు వత్సరమునకు 16,500 ల పౌనుల ఆదాయము కలదు. దీనినిబట్టి ఆదేశమందు సైకిలు ప్రయాణము విరివిగ ప్రాకియున్నదని తేలుచున్నది.

* * *

ఉత్తర సైబీరయా దేశమున 500 ల మందిగల ఒక చిన్న గ్రామమువారికి గత విరోపా మహా సంగ్రామ విషయము యింతవరకును తెలియనే తెలియదు. ఈ గ్రామమందలి వివాదములను తీర్చుచుండిన దొక నారీమణి.

* * *

సినిమా పరిశ్రమకై ప్రత్యేక కృషి యొనర్చు అమెరికాయందలి హాలీ ఉడ్ లో గత ఐదువత్సరముల లోనను 10,794 ప్రమాదములు జరిగినవి.

సగటున దినము 1 కి పదునైదు ప్రమాదముల వంతున తటస్థించుచున్నటులు తెలుచున్నది.

*  *  *

"టాకీఫిలిములు" ప్రారంభమయిన దగ్గరనుండియు ప్రౌఢ నాట్యాంగనల ప్రఖ్యాతి యడుగంటుచున్నది. వయసు యెక్కువయగు కొలదియు కంఠ మాధుర్యము తగ్గుచుండు కారణమున వారలకు పని తక్కువయగుచున్నది. 25 మొదలు ముప్పది వత్సరములలోపు వయస్సుగల యువతులకు పనులు దొరకుచున్నవని అనుభవము గల డైరెక్టరు వ్రాసియున్నాడు.

*  *  *

ఇటీవల నొక 'సెర్చి లైట్' కనిపెట్టబడినది. ఆదీపపు కాంతి ఐదుమైళ్లవరకును వ్యాపించును. దీపమునుండి ఐదుమైళ్ల దూరముండి అటనా కాంతిలో వార్తాపత్రికను చదువవచ్చును. ఈక్రొత్త దీపికను డబ్లియు. హెచ్. పెన్నో అను నాతడు సృష్టించెను.

*  *  *

చెవిటివారు వినుటకుగాను ప్రత్యేకపు యేర్పాటులతో 'టాకీ' ఫిలిములు తయారు చేయబడినవి. టెలిఫోను (Ear piece) వంటి ఒకసాధనమును చెవికడ నుంచికొని ప్రదర్శన సాగుచుండగ టాకీ సంభాషణము గావింపవచ్చును.

*  *  *

టార్జాన్ అనే కథయు, ఆకథ ననుసరించి తీయబడిన ఫిలిములును చాలామంది నాకర్షించియున్నవి. ఈకథలలోని మర్కటము మానవ భాషతో మాటాడునట్లు పదర్శింపబడి యుండెను. అట్టులే పెద్దకోతియొక్క పిల్లను పుట్టిన వెంటనే తెచ్చి మానవ దాది నొకతె నా కోతి బిడ్డను పెంచుటకు నియమించి అనంతరము ఒక సేవకుని నియమించి పెంచునెడల కోతిపిల్ల పెద్దదయిన యనంతరము మాటలాడ గలదని ఇండియానా విశ్వకళా పరిషత్తు పరిశోధ కాగ్రేసరుడగు డబ్లియు. యన్. కెల్లాగ్ గారు పేర్కొని యున్నారు.

*  *  *

గత యిరువదివత్సరములలోనను ప్రపంచ జనసంఖ్య ఆగివరకున కన్న 400,000,000 యెక్కువ పెరిగియున్నది.

| | |
|---|---|
| ఆసియాఖండము— | 950,000,000 |
| యూరపుఖండము— | 550,000,000 |
| అమెరికాఖండము— | 230,000,000 |
| ఆఫ్రికాఖండము— | 150,000,000 |
| ఆస్ట్రేలియా— | 7,000,000 |

మొత్తము ప్రపంచ జనసంఖ్య—2,000,000,000

ఈ యంకెలను (International statustics institute) వారు ప్రచురించియున్నారు.

పై జనసంఖ్యలో నాలవవంతుమంది క్రైస్తవ మతము ననుసరించియున్నది.

*  *  *

(Queen Mary's college) లో సంగీతాచార్యస్థాన మలంకరించియున్న శ్రీ సాంబమూర్తిగారు ప్రభుత్వముచే పాశ్చాత్య సంగీతమును పూర్తిగ పరిచయము గావించుకొనుటకుగాను పాశ్చాత్యదేశముల కంపబడిరి. వీరు ఇంగ్లాండునందు భారతీయ గానకళ గురించి పలుతావులం దుపన్యసింప నాహ్వానింపబడిరి.

***

బుద్ధి మాంద్యము పొందలగు మొదడు సంబంధమగు వ్యాధుల కిటీవలనే క్రొత్త విధమగు చికిత్సావిధానము కనిపెట్టబడినది. ఈ విధానము ననుసరించి వివిధ వర్ణములు, పరిమళములు ఔషధములుగ నుపయోగింప బడుచున్నవి.

*  *  *

గుర్రపు పందెముల పిచ్చ ఆంగ్లేయులకెక్కువ యున్నది. ఆస్కాట్ పందెముల ప్రదేశమున వెయ్యిమంది పనిచేయుచుందురు. వీరి వేతనములకై 250,000 ల పౌనులు వ్యయమగుచున్నవి.

# దారిద్ర్యపిశాచి

ఆనంధకృష్ణ.

ఏల నన్నుఁజూచిన నీకు జాలిగలుగు?
మున్ను నిర్మలానంద సమ్మోహజలధి
యైన నానెలవుకొఱకు నవతరించి
యొక్క ఝంఝానిలంబవై యుఱికి నన్నుఁ
దల్లియొడినుండి కన్నీటి వెల్లువలను
ముంచివైచితివానాఁడు మొదలు నేటి
దనుక మండుటెండలకైనఁదలనుదాప
నిమ్మహానంత సృష్టిలో నెచటనైన
నుంతతావు దొరకదాయె నింతయేల?—
నాఁడుకూలిన నాచిన్నగూడు తిరిగి
కట్టుకోనీక నన్ను నాకట్టి రెండు
ఱెక్కలనుఁ ద్రుంచి గొంతుక నొక్కి పాఱ
వైచితివి దుఃఖ దుర్గంధ పంకకలిత
కూప జలనిధిలోననే గూలిపోతి
ఓనితాంత దారిద్ర్య మహోగ్రశక్తి!—

* * * *

ఐన నాకేమి స్వచ్ఛమౌనాంధ్రజనుఁడ
ఎవరు నాయనంత చరిత మెఱుఁగలేరు
ఏను విషయలంపటుఁగాను ఇదిగో
యేల యేడ్చెదవు జననీ?—

—యీయనాథుఁ

ఎన్ని కష్టాలలోనైన నన్ను మరువ
జాలఁడీ దుష్టపైశాచిశాసమున
తల్లి నాదు జీవితము నితాంతదుఃఖ
సంభృతము సుమ్ము!—

# పాఠకుల ప్రశ్నలు—సమాధానములు.

మాచదువరులకు పలయు సలహాలు కొన్ని యీక్రింద నొసంగబడును. పేరు వేయుట ఉత్తమము కాదు గాన పుష్పము, ఫలము పౌరాణిక నామములు మొదలగు పేర్లను నివాసస్థలములను వ్రాయునెడల వాటిక్రింద సమాధానము లొసంగబడును. ప్రతి ప్రశ్నతోడను పంపువారి పూర్తి విలాసముండిననే గాని సమాధానము లియ్యబడవు. —సంపాదకుడు.

"మారుతి" బెజవాడ:—నా కుమార్తెకు 12 వ యేడు వచ్చినది, యింకను వివాహము చేయని కారణముచేతను పాఠశాలకు పంపుచున్న కారణముచేతను బంధువర్గము తప్పుపట్టుచున్నది. నాకేమియు తోచుటలేదు. వివాహము చేయుమని వేగిరించుచున్నారు. ఈసమయమున యేమిచేయవలయునో తోచకున్నది.—

మీ రీ విషయమై కలతనొంద నవసరములేదు. సంస్కార ప్రియులగు మీరు మీ బంధు వర్గమునకొక ఆదర్శమును నెలకొల్పవలయును. అదియుగాక శారదాశాసనము యిపుడిప్పుడే అమలులోనికి గొనిరాబడుచున్నది గాన పదునాలుగేండ్ల వరకును మీ బాలికకు వివాహము చేయకుండ నుంచవచ్చును. మీ బంధువులు ఆంక్షబెట్టునెడల న్యాయస్థానముద్వారా వారికి పాఠము చెప్పవచ్చును గాన భయమందవలదు.

''విశ్వం'' అనంతపురం:—పట్టపరీక్షలో నెగ్గినతరువాత యింతవరకు వుద్యోగం దొరకలేదు, మావాళ్లు వివాహప్రయత్నాలు అని తంటాలు పెడుతూవున్నారు. ఏం చెయ్యడానికిన్నీ నాకు తోచడములేదు. ఈసమయాన్ని నే నెటువంటి పంథా త్రొక్కడము ఉత్తమమంటారు?—

మీరీ విషయమున యింతదీర్ఘముగ యాలోచించు టెంతయు సంస్తనీయము. తన్ను, మరి యిరువురను పోషింపగల శక్తి వచ్చిననేగాని యువకులు వివాహమాడరాదు. మీ రీ సమయమున ఖండితముగ వివాహమును కొంతకాలము వరకు నిలుపవలసినదిగ చెప్పుడు. అట్లు వినరేని గ్రామాంతరమునకేగి యుద్యోగమునకై తీవ్రముగ ప్రయత్నింపుడు.

"గులాబి'' నొపడా:—తండ్రిపోయి యిప్పటికి పదియేండ్లు గడచిపోయినవి. నేను మా అబ్బాయికి విద్య చెప్పించితిని. అతడు యిప్పటికి పదవతరగతి చదివి ఉద్యోగము చేయుమంటే చేయక మాభూములను స్వంతముగ సాగుబడిచేయుదు ననుచున్నాడు. ఈతనిమనసు ఓప్పుట కేదని విధానము చెప్పగోరెదను.—

మీ కొమరుని యభిప్రాయమునకు మేమెంతయు సంతసించుచున్నాము. విద్య నేర్చుకొనుట కేవలము గుమాస్తా పనిచేయుటకే కాదను విషయమును మీ రెరుంగవలయును. అతనికి వ్యవసాయము

చేయవలయునన్న యిచ్ఛయున్నదిగాన అందుల కవకాశ మొసంగుడు. సేవకా వృత్తికన్న కర్షక వృత్తి హెచ్చు మదుంగు లెక్కువ యని మానమ్మకము. వ్యవసాయమును నూతన విధము ననుసరించి చేసి యెక్కువ లాభ మందవలయుననిన ఆతనిని కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల కంపి తరిబీయదు నొసంగు టుత్తమము.

''సుగుణ'' పాలకొల్లు:—నాకు నాలుగు మామిడితోపులున్నాయి. క్రిందటిసంవత్సరం వాటివల్ల అంత అనుకూలమయిన ఆదాయం లేదు. అందువల్ల ఆతోటలను నరికి వేసి నల్లమన్నుచేర్చి నిమ్మతోటలు పెంచాలని మావాళ్లు అంటున్నారు. నాకు మాత్రం అదేమికారణంచేతనోగాని మామిడితోటలమీాద ఆశపోలేదు. ఈ విషయమున మీారేమి సలహా యిస్తారు?—

ప్రపంచమంతటను వ్యాప్తమైయున్న ఆర్థికదురవస్థవలన గతవత్సరము మామిడి కాపువలన మీాకు లాభములేకపోయిన పోవచ్చును కాని సరియగు విధమున ఫలముల నమ్మించినచో యీాతోటల వలన మీాకు లాభము రాగలదు. మన వైపునగల పండ్లరకములు మదరాసు మున్నగు నగరముల అరుచు. అటువంటి ప్రదేశములకు ఫలములను యెగుమతి చేయవచ్చును. అదియుగాక ఇంగ్లాండు దేశములో ఇండియా మామిడిపండ్లు ఖర్చుకాగలవని యిటీవలనే ప్రభుత్వప్రకటనము పత్రికలలో కావింపబడినది. లండను మున్నగు నగరములందలి పండ్లవర్తకుల విలాసములను తెలిసికొని వారితో యిప్పటినుండియే యుత్తర ప్రత్యుత్తరములను సాగించి ముందు కాపులోపున కంట్రాక్టు యేర్పాటు చేయగోరెదము. ఇట్టి పద్ధతి ననుసరించుటవలన యెక్కువలాభము కలుగగలదు.

''పండిత'' విశాఖపట్నం:—ఒక మిత్రుడు వ్రాసిన ''స్వాంతరాతికోట'' యను గ్రంథంబును పునర్ముద్రణముగాకుండ చేయింపవలయునని ఒకరిద్దరు వ్యక్తులు తీవ్రంబుగ ప్రయత్నించుచున్నటులు కానంబడుచున్నది. సత్యము చెప్పవలయు ననిన ఆగ్రంథమం దెట్టి దూషణలుగాని కానంబడవు. ఈసమయంబున యేమి చేయుటయో చెప్ప ప్రార్థన.—

మీారీ విషయమున ఆతురతపడవసరములేదు. మీా రుదహరించిన గ్రంథమును మేము తిలకించి తిమి. అందు దూషణల క్రింద పరిగణించుటకు తగిన విషయ మింతేనియులేదు. అదియుగాక యీా గ్రంథముమీాద యిదివరకే కొన్ని ప్రయోగములు చేయబడెను. అవి యేవియు ఫలింపలేదు. యింక ముందు ఫలింపబోవు.

10 FEB 1937



ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

## నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొననిచ్ఛగలదా?

అట్లైన నేడే ప్రారంభింపుము

# ఆనంద ఆంగ్ల భాషాబోధిని.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది. అట్టి యవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును. చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుట కవకాశము కల్పింపబడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న, "ఆనంద ఆంగ్ల భాషాబోధిని" అను పుస్తకమును వెంటనే తెప్పించి చదువుకొనవలయును. ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషుభాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించుచున్నారు.




దీని వెల 2 రూపాయలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు 1-10-0 పోష్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలోకూడ నున్నది. వెల రూ. 2.

# వెంట్రుక లూడదీయు చూర్ణము.

ఈ చూర్ణము కొంచెంతీసి నీటిలోకలిపి రంగించి రోమములందు చోటికి పట్టించి 5. నిమిషములుంచి దళసరి కాగితముక్కతో గాని, తాటియాకుతో గాని ఊడ్చి తీసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 8-0-0.

# రతీమన్మధులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

## శాస్త్రానుకూలమగు సంసార జీవనము.

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన అవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షున్నముగ పఠించుచుండెడివారు. అట్లుతే రాచయువకులుకూడ కామకళ నెరిగి యుండెడివారు. అందు వలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యాగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడి వారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారిశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుగాని కానవచ్చుటలేదు. వాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు.

కాన యిటీవలనే మేము కొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జత చేయవలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపుల ప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారువారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. నాయికా నాయకులు వారివారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి

స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగు విషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీపతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొలుకు రీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొని తీరవలయును.

గ్రంథము వెల 1-కి రూ. 2-0-0 పోస్టుఖర్చు అ. 0-7-0.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేమారు కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

# సర్వ తేలు విషసంజీవిని.

(రిజష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును !

ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును !

ఈమందువల్ల గుణములేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.



మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపుణులచలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈ మందుయొక్క గుణము మారదు. తేలు, నండ్రగబ్బ, జఱ్ఱి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును.

ప్యాకెట్టు 1-కి 0-8-0,
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

ఒకేసారిగా 12 పాకెట్లుకొనువారికి తపాలా ఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును.



# పుత్రసంతాన సంజీవి నూనె.

స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛ చేయుటవలనను గర్భగోళమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీనూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు సేవించినచో గర్భగోళనమున నుండు ఆరువిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నెలుచునటులు జేయును. ధర 1-కి 2-0-0.

# నారాయణ సంజీవి తైలము.

ఈ అపూర్వమైన తైలముయొక్క ప్రభావమును విశేషించి వ్రాయ నలవిగాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానమును వంతున 10 స్నానములు చేయువారికి తీరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధముల జన్ని, గొంతునరములలో గలుగు వ్యాధులను అస్తిశెట్ట, అస్తిజ్వరం, కపాళశూళ, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచి దేహమునకు కాంతియున్న సౌఖ్యమున్న జ్ఞాపక శక్తియున్న యిచ్చి కండ్లకు మంచి ప్రకాశము కలుగజేయును.



ఎల్లప్పుడు చదువుటయందే మనసుయుంచు ప్లీడర్లు, చదువరులు విద్యార్థులు విశేషీమున పీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈ తైలమును రాచుకొని స్నానము చేసినయెడల వాండ్లకు గలుగు వుష్ణము శైకము తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖండించును.

దీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.

## ఆపదనుండి రక్షించునది!
## అందరిని యాదరించునది!

# మతివంచనదీపిక.

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు దూశీ రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళసరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండు చేయబడినది.

వెల రూ. 1-4-0. ఆనందబోధిని చందాదారులకు రూ. 1-0-0. పోష్టుఖర్చు ప్రత్యేకము.

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల

వెంట్రుకలు పెరుగు


# శకుంతలా పరిమళ తైలము.



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్పనలవిగాదు. తలకు చరిమి దువ్వుకొనిన యిరుగు పొరుగు యిండ్లకుకూడా వాసన ఘుమాయించును. వెంట్రుకలను చక్కగ పెరుగనిచ్చును. మెదడునకు చలవ కలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును. మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటియందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం తలత్రిప్పుట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటగబ్బు, కలబందకంపు, మనోవ్యాకూలం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిబోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుబెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు. అటువంటి డాంభీకపు మాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్మాల ప్రోత్సాహపరచినందున ఈ చమురు అనేక వనమూలికల రసములతోను మనోహరమగు వాసన ద్రవ్యములును చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని పరీక్షించిచూచిన నిజము తెలియును.

5 తులములు సీసా 1-కి 0-12-0

# అయఃతంగ ద్రావకము



భుజ అయః కాంతసంజీవి-యన్ ద్రావకంబున్
భయంబెంతయున్ లేక-పానంబు సేయగు
వయోవంతుఁడై కామ-వాంఛాప్రసక్తిన్
జయంబొందు నిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన లోహము ఇనుము. ఇనుము తిన్నవారికి నఱపు, ముదుసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మునుపుండిన బలముకన్న విశేషబలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1- 0-0
(ఒక మండలం) 40 ,, ,, 1-12-0

# పురుషులు ఉపయోగించు రబ్బరు సాధనము.

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమం దుపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలయందు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటె వేరేదియు ఉపాయములేదు. దీనిని అందరు నుపయోగించ వచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.

ధర 1-కి 1-0-0.

# స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము.



శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమున కిదియే యని తెలుసుకొనబడిన సాధన మిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీ గొట్టమునే ఉపయోగించుచున్నారు.

ధర 1-కి 2-8-0.

# "జికూర్వర్" అను మేహ తెలుపును

## మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను అనేక స్త్రీలతోడను సంసర్గము చేయుట వల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగలవారగుటచేతను, అట్టి వారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, ఒరిశె గడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానావిధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రశాళమందు మంటలు, తెలుపువ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును. బుడ్డి 1-కి 1-0-0

# కస్తూరి మాత్రలు

శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనాంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈమాత్రను సేవించుచూ వచ్చినట్లయితే, పండ్లనొప్పులు, అజీర్ణము, పైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన నోటిపుండ్లును పోగొట్టును. గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగు వ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కఫం, దగ్గు, గొంతులో గురగురపులు, జ్వరం, తలలో బారం, మొదలగు వ్యాధులకు వయస్సుతగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును. ధర బుడ్డి 1-కి 0-12-0

| | | | | |
|---|---|---|---|---|
| కుటుంబ వినోద కథలు ... | ... | 1 | 8 | 0 |
| సరస్వతి కళ్యాణ పాటలు ... | ... | 0 | 8 | 0 |
| సహోదర ప్రేమ ... ... | ... | 0 | 10 | 0 |
| మహా పతివ్రతల కథలు ... | ... | 0 | 8 | 0 |
| సత్యహరిశ్చంద్ర ... ... | ... | 0 | 12 | 0 |
| లీలా లేక సురేంద్ర నగరమణి ... | ... | 1 | 0 | 0 |
| మాయారాక్షసుని జయించిన మనోరమ | ... | 0 | 10 | 0 |
| పంచపాండవుల వనవాసము ... | ... | 0 | 8 | 0 |
| శ్రీరామ అశ్వమేధయాగము (కాలికోబైండు) | ... | 2 | 8 | 0 |
| ఐరోపాఖండ యుద్ధచరిత్ర (1,2 భాగములుచేరి) | ... | 1 | 0 | 0 |

# ఆనందబోధిని

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

## సంవత్సరచందా 1 రూపాయి మాత్రమే.

ఈ పెద్దపత్రిక సంవత్సరచందా 1 రూపాయి. సింగపూర్, పెనాంగ్ మలేయా ప్రాంతములందుండు వారు సం॥ చందా రూ. 1-4-0 చెల్లించవలెను.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంపబడును. అట్లు సం॥ మొదటినుండి 12 సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందాధనమును చందాదారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసర నష్టము కాకుండును, వి. పి. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25-వ తేదీలోపుగ మా కార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీలోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననేగాని విడిసంచికలు బడయలేరు.

## ప్రకటన చార్జిలు.

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వారపత్రికలు పదునేడు వత్సరములనుండి సకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందాదారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్ర గృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీపత్రిక చందా బహు స్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్రమహాజను లూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభము నందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీదిగువ రీతి చార్జి చేయబడును.

1 పేజీకి రు. 20-0-0 ½ పేజీకి రు. 12-0-0 ¼ పేజీకి రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మదరాసు.

వేదాంతరహస్యములు.

## గురువు; ఆధ్యాత్మిక మార్గదర్శి.

(శ్రీ రామకృష్ణ పరమహంస.)

గురువొక్కడే యుండును కాని యుపగురువులనేకమంది యుండవచ్చును. తానెవ్వరికడనేనియు నూతన విషయములు గ్రహించునెడల ఆనూతనాంశమును తెలిపిన యాతడుపగురువగును. ప్రఖ్యాతిగన్న అవధూతకు పైనపేర్కొని నటువంటి యిరువదినాలుగు ఉపగురువులున్నయట్లు భాగవతమందు పేర్కొనబడి యున్నది.

ఒక దినము అవధూత విశాలమగు మైదానమందు సంచారము చేయుచుండగ అత్యంతవైభవోపేతమై కనులపండువై యొప్పు నొక వివాహోత్సవము మంగళతూర్యారవములతో తన దెసకు వచ్చుచుండుటను గాంచెను. అదే సమయమున చేరువగనే ఒక వేటకాడు విల్లమ్ముల నెక్కువెట్టి తదేకధ్యాన్నముతో తన గురిని సరిజేసికొనుచుండెను. అతని చెవులకు యీవివాహోత్సముయొక్క మహాధ్వని సోకదాయెను. అతడు శిరము నొక్కమారేనియు త్రిప్పి యెరుగడు. అవధూత ఆవేటకానిచెంతకేగి కరములు మొగిడ్చి ప్రణిమిల్లి "అయ్యా, మీరు నాగురువులు మీరు వేటయాడు సమయమున గురిపై చిత్తమును పూర్తిగ లగ్నమొనరించినటులు నేను ధ్యానమునందు కూరుచుండు నప్పుడు నామనస్సు నిశ్చలముగ నుండులాగున చేయుడు" అని సవినయముగ బలికెను.

చేపలు పట్టువాడు చిన్న తటాకమందు చేపలను పట్టుచుండెను. అవధూత "అతని కడకేగి' ఫలాని ప్రదేశమున కేగవలయునన్న యేదారిని బట్టవలయును? "అని యడిగెను. అవధూత అటులు ప్రశ్నించు సమయమునకే నీటిమీద తేలుచుండిన గాలము త్రాటియొక్క బెండు -చేప కొక్కమునకు అప్పుడే తగులుచున్నటులు- మునుగుచుండెను. అందువలన ఆతెడు అవధూత వాక్యముల నాలించక ఆబెండు వంకనే తదేకధ్యానముతో చూచుచుండెను. చేప గాలమునకు తగిలిన యనంతరమా దానినిబయటకుతీసి పిమ్మట అవధూతవైపు తిరిగి "అయ్యా, మీరేమి చెప్పుచుంటిరి?" అని వినయముగ ప్రశ్నించెను. అవధూత ఆతనికికూడ నమస్కరించి "అయ్యా, మీరు నాకు గురువులు. నాయిష్టదైవమును కొలుచుటకు కూరుచుండు సమయముల నామనస్సును నాయిష్టదైవము పైన లగ్న మొనరించుటలో మిమ్ముల ననుసరింపనిండు. నా ధ్యానమును పూర్తి యొనరించిన యనంతరమే యితర కార్యముల వైపునకు తిరుగనిండు" అనియెను.

ఒక గ్రద్ద నోటచేపనొకదానిని కరచకొని యెగురుచుండెను. దానిని అనేకములగు కాకులును, గ్రద్దలును వెన్నాడుచుండెను. అవియన్నియు మొదటిగ్రద్దను దాని నోటగల చేపను మధ్యమధ్య పొడుచుచుండెను. ఎట్టులయినను దాని నోటినుండి ఆచేపను లాగికొనవలయునని వెనుకనున్న పక్షుల యుద్దేశము. మొదటిపక్షి యెన్నిమలుపులు తిరిగినను తరుముచున్న పక్షులు విడువ

కుండ తరుముచునే యుండెను. కడకాపక్షి విసిగి తననోటనున్న చేపను విడచిపెట్టెను. అట్లు విడువబడిన చేపను యింకొక గ్రద్ద వెంటనే అందుకొని వడిగ యెగురజొచ్చెను. కాని దానిని కూడ యితరపక్షులు విడువవాయెను. దానితో మొదటి గ్రద్దకు శాంతియలవడెను. ఆగ్రద్ద యొంటిపై ఒక వృక్షశాఖపై శాంతముగ కూరుచుండెను. అటులొంటిపై కూరుచుండిన గ్రద్దలను గాంచి అవధూత "నీవు నాగురువువు. తన కవసరమగు ఉపాధిని త్యాగమొనరించిననేగాని ప్రపంచములో యేవ్యక్తికిని ఆత్మశాంతి యుండదను విషయమును బోధగావించితివి. అటులు కానిచో ప్రతి సమయమునను ప్రమాదముండును" అనియెను.

చేప నొకదానిని పట్టుటకై యొకబాతు నీటిపాచిపైన మెల్లగ నడచుచుండెను. కొంతదూరముగనున్న పొదలో నొక వేటగాడు నిలచి ఆ బాతును కొట్టుటకు బాణమును సంధించియుండెను. దానిని లెక్కసేయకుండ బాతుకార్యాసక్తయై మేతకై వెతకుచుండెను. ఆబాతునుచూచి "ఓబాతూ, నీవు నాగురువువు, ప్రార్థననొనరించు సమయములయందు వెనుక నేమియున్నదో చూడకుండ ధ్యాన మొనరించు రీతిని నాకలవడ జేయుము" అని యవధూత యనెను.

అవధూత మరియొక గురువును గాంచెను. శ్రమతో పాటుపడుచు నా తేనెటీగ మధువును చాల తన పట్టులో జేర్చుచుండెను. ఇంతలో యెటనుండియో యొకడువచ్చి ఆపట్టును చిదుగగొట్టి అందలి మధువును త్రాగివైచెను. తాను కష్టపడియున్నందులకు ఫలితము నా తేనెటీగ యనుభవించదు. దీనినిగాంచిన అవధూత నమస్కరించి "ప్రభూ, నీవు నాగురువువు. ధనమును గుట్టలుగ బెంచుటవలన గలుగు ఫలిత మెట్టిదో యిప్పుడే నేను గ్రహింప గలిగితిని" అనియెను.

ఆధ్యాత్మిక బోధనలు చేయుగురువులు కావలయుననిన చాలమంది దొరకెదరు. గాని చెప్పిన సత్పథముల ననుసరించువారు చాల తక్కువ.

ఒకవ్యక్తికి పవిత్రమగు ఆధ్యాత్మిక చింత కలిగి భగవంతునియెడ ప్రేమయుండిన అట్టి వ్యక్తికి అనుకూలమగు సద్గురువు లభించులాగున భగవంతుడు చేయుచుండును.

---

ఉచితము.

గౌరీ, తులసీ, సంతాన, గోపాలపూజలు అను పూజాత్రయములుగల చిన్నసైజున గ్లేజు కాగితములతో ముద్రించిన గ్రంథము. ఈప్రజోత్పత్తి సంవత్సర వైశాఖ శుద్ధ నవమీ ఆదివారము (26-4-31) రాత్రి 11 గంటలకు శ్రీమత్పాండురంగనాథుని సంస్మరించుచు కీర్తిశేషురాలయిన నాధర్మపత్నియగు కీ. శే. కనుపర్తి రామమ్మయొక్క అభిప్రాయానుసారము స్త్రీరత్నములకు అత్యావశ్యకమగు పైగ్రంథమును అభిలషించువారికి ఉచితముగా పంపుచున్నాము. అపేక్షించువారు వెంటనే మాకు వ్రాయవలయును. ఇట్లు కనుపర్తి, మార్కండేయ శర్మ ఎడిటరు స్వధర్మప్రకాశిని, నెం. 82 పూనమల్లిహైరోడ్డు బృందావనము, కీలుపాకు పోస్టు, మదరాసు.

# ప సు పు

శ్రీమతి వి. ఆర్. సరస్వతి.

భారతమాతకు శుభమగునదియు ప్రీతికరమైనదియు నగు పసుపు మన దేశములో ఎక్కువ పంటయగుచున్నది. మన పెద్దలు ఈ పసుపును మంగళవస్తువులలో నొకటిగ నుపయోగించుచుండిరి. దానిననుసరించియే యిప్పటికిని మనము శుభకార్యములయందుపయోగించుచున్నాము. ఈ పసుపు దేహమునకు పూసికొనిన యెడల దేహమునకు ఆరోగ్యము గలుగును. గావున శిశువులకును, శ్రీమంతులకును దీనిని పూసెదరు. ఓఢ్ర దేశమునందు స్త్రీలు, పురుషులుం గూడ పసుపును దేహమునకు నలుచుకొని స్నానము చేయుచుందురు. ఆ పద్ధతి ఇంకను జరుగుచున్నది. వారు అందులోని గుణమును గనిపెట్టియున్నారు. ఇప్పటి నవనాగరికతచే యనేకులు పసుపు నుపయోగించుట మానిరి. పసుపును ముట్టుకొనుటయే అనాగరికతయని తలంచెదరు.

మన దేశపు స్త్రీలు ప్రొయ్యిదగ్గరనుండి వంటకములు చేయుచుండుటచే ప్రొయ్యియొక్క సెగ దేహమునకు తాకి యెక్కువ యుష్ణమును కలిగించును. దానిని పోగొట్ట వలయునంటే పసుపును దేహమునకు పూసికొనవలయును. అట్లయిన యెడల ఆయుష్ణము తగ్గును. పసుపు దేహమునకు చల్లదనమునిచ్చుటయేగాక మంచి కాంతిని గలుగజేయును. మనలోనే కొందరు స్త్రీలు కర్మ వశమున పసుపు వ్రాసికొనుటకు వీలులేక యుందురు. పురుషులు వ్రాసికొనజాలరు. వారి కెట్లుపయోగించుట యని ప్రశ్నింపవచ్చును. అందుకొరకే వంటలలో అనేకముగా పసుపు నుపయోగింతుము. పసుపు స్త్రీల కాభరణము వంటిది యనుటలో సందియము లేదు. అదియుగాక ఆదియొక దివ్యౌషధము. ఇది గొప్పగొప్ప వైద్యులచే గూడ యుపయోగింప బడుచున్నది. ఇందువలని కొన్ని యుపయోగముల నిందు వ్రాసియున్నాను.

1. పసుపును దేహమునకు వ్రాసికొన్నయెడల వేడిమిని తగ్గించి, దేహమునకొకవింత శోభను గలిగించును. దేహములోని దురద, మంటలను పోగొట్టును.

2. పసుపును అరగదీసి సున్నముతో గలిపి కొంచెము వెచ్చబెట్టి వేసంగి కాలపు గడ్డలకు వేసినయెడల అవి చితికి బాధ తగ్గును.

3. దానిని వంటలలో వేసినయెడల వంట యొక విధమయిన సువాసనయు, జీర్ణశక్తిని కలిగించి, కడుపులోని మంటలను, రణమును మాన్పును.

4. పసుపు గుండను మంచినూనెలో వేసి కాచి ఆనూనెను తలకు మర్దనము గావించుకొన్న యెడల శిరస్సులోని దుర్నీటిని తీసి తలబరువును బోగొట్టును.

5. ఆగుండను కొంచెము నిప్పులో వేసి ఆపొగలో ముఖమును పెట్టినయెడల ముఖములో జేరియున్న పైత్యపునీటిని, బరువును పోగొట్టును.

6. పచ్చిపసుపును ఆముదములో వేసి కాచి బిడ్డల కిచ్చినయెడల కఫము, వాతము, పిత్తమును తగ్గించి సరిగా మలప్రవర్తియగుటయేగాక కడుపులోని రణము నార్చును.

7. పసుపుగుండను కొంచెము వేడియైన పాలలో వేసి, కొంచెము మిరియాలు పటిక పంచదార గుండ వేసి కలిపి త్రాగినయెడల దగ్గు నిలిచిపోవును, మొత్తము మీద కఫము, దగ్గు మొదలగు కఫవ్యాధులకు మంచి యౌషధము.

8. కొళాయి నీళ్లు (Pipe water) మిగుల యుష్ణము. అది యినుముద్వారా వచ్చుటయే కారణము. ఆనీళ్లయందు ఎక్కువసేపు ప్రతిదినము నానుటచే మనకాలి వ్రేళ్లలో దురదపుట్టి యొక విధమైన రణము గలుగును, అప్పుడు ఈ పసుపుగుండను ఆముదముతో కలిసి వ్రాసినయెడల వెంటనే రణము మానును. ఇంకను అనేక విధములయిన యుపయోగములున్నవి గావున ప్రతివారు తప్పక పసుపు నుపయోగింతురుగాక.

# కన్యాశుల్కం.

శ్రీమతి పిండిప్రోలు కొండయాంబ.

భారతదేశములో బిడ్డల నెంతనీచముగా చూచుచున్నామో, వారిని ఎంత దుఃఖము పాలు చేయుచున్నామో మన మెరుగకున్నాము. మన ఆడుబిడ్డలకు మంచిచదువు చెప్పించి మంచి నడవడికలో నుంచుట మనకర్తవ్యము. చిన్నతనమందు మంచి శిక్షణలో నుంచకపోవుటచేత వారు పెద్దవారయినను వట్టి తెలివిమాలిన వారిగను, మూర్ఖులుగను ఉండి వారికి పుట్టిన బిడ్డలను కూడా ఆ మోస్తరు తరిఫీయదులో నుంచి వారిని కూడ మూర్ఖురాండ్రను చేయుచున్నారు. అట్లు చేయుటవల్ల ఎన్నియో ప్రమాదములు తటస్థించుచున్నవి. ఆడపిల్లల ఔన్నత్యమునకు అనౌన్నత్యమునకు తల్లిదండ్రులే ముఖ్యకారణము. మన ఆడపిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించక అమాయికలగు బాలికలను యే 50 సంవత్సరముల వానికైనను లెక్కసేయక కట్టిపెట్టుచున్నారు. ధనమే ప్రధానముగ తలచి ముదుసలులకు కట్టిపెట్టు ఆచారములకన్న ఘోరమింకొకటి యుండదు. ధనాశాపీడితులగు తలిదండ్రులిటులు చేయునెడల నోరెరుగని ఆ బిడ్డ లేమిచేయగలరు? ఒకవేళ నోరుండి మాత్రము ఏమనగలరు! తల్లితండ్రులే ఇట్టి దారుణమునకు ఒడిగట్టిన వేరు చెప్పవలయునా! మన దేశములో ఆడపిల్లలను డబ్బు పుచ్చుకొని కొమరిత సౌఖ్యమును చంపుచున్నారు. వందలకొలదియు సొమ్ము పుచ్చుకొనుటయే గాక యింకా ఆ అల్లునిచేత బిడ్డకు అలంకారము పెట్టించియు భూములు పిల్లపేర వ్రాయించియు యిల్లువాకిలి వ్రాయించుకొనియు కూడా పిల్లను ముసలివాళ్లకు యిచ్చి వివాహం చేయుచున్నారు.

ఇందు కేవలము స్వార్థముతప్ప పిల్లసౌఖ్యమున కక్కరవచ్చునదింతేనికలదా? ఆ పిల్ల యిట్టి వివాహము చేసినందుకు గాను, జ్ఞానము వచ్చిన తర్వాత ఎంతగా విలపించి దుఃఖించునో, ఎంతగా తల్లిదండ్రులను నిందించునో అనియయిన వారు కించిత్తు అయిన ఊహించకుండుట శోచనీయము. మన పిల్లలను తగిన వరుని విద్యాబుద్ధులుచూచి మనశక్తికొలది కలిగిన పెట్టవచ్చును. లేకపోయిన మానవచ్చును. వరుడు యౌవనునిగా జూచి వానికేమి ఉన్నను లేకపోయినను సరే, మన పిల్లకు యిష్టమైనట్టివానికే యిచ్చి వివాహముచేయుట చాల సమంజసముగా నుండును. ఇటీవల చాలమంది జననీజనకులు తమ పుత్రికలకు తగిన వరులకుచూచి పెండ్లిగావించుచున్నారు. గాని యింకను కొందరు ఛాందసులు డబ్బు ఉన్నదిగా యని పిల్ల యింక సుఖపడునని తలచి ఎంతయో సంతోషముతో వృద్ధవివాహములు గావించుచున్నారు. అట్లు చేయుటవల్ల ఎన్నియో ప్రమాదములు జరుగుచున్నవి.

ఇంక ముందేనియు తల్లిదండ్రులు కట్నములకు ధనములకు ఆసించక బిడ్డల సౌఖ్యమే ప్రధానమని తలచి తగిన వరులను బిడ్డల యనుమతిపై నిర్ణయించి వివాహము లాచరించెదరుగాక.

## మొదట దొరలు వచ్చినపుడు.—



మొదట దొరలు వచ్చినపుడు వారికి భారతీయులు తమ స్వంతపద్ధతి దుస్తులను ధరించి స్వాగతం యిచ్చారు.

## దొరలను చూచినమీద మనవారు.—



దొరలను చూచినతరవాత దొరలకు స్వాగతమిచ్చిన మనవారే దొరలక్రింద వేషభాషలలో మారి, వాళ్ల ప్రజలదగ్గరే డబాయించి గౌరవాలు పొందడము మొదలెట్టారు. ఏప్రవాహంలోబడితే ఆప్రవాహంలో కొట్టుకపోవడమంటే యిదే కామోసు!

# చందనము.

డాక్టర్ ఎస్. శేషగిరిరావు, ఎల్. ఐ. యం.

చందనము శుభముల చిహ్నము. చందనము సుగంధ యుతము. వైద్యోపయోగసమన్వితము. ఆరోగ్య సాధనము.

చందనవృక్షమును భారతదేశము కొన్ని వేల యేండ్లనుండియు ఉపయోగించుచున్నది. హిందూమత, సామాజికాది సమయములందు చందనము ప్రముఖస్థాన మలంకరించుచున్నది. చందనముతో విశాఖపట్నము, మైసూరు, కటకము మున్నగు నగరములందు అందమగు పెట్టెలు మున్నగు విలువయగు సామగ్రి చేయబడుచున్నది. పారసీ మతస్థులీ చందనమును తమ ఆలయముల యందెక్కువగ యుపయోగింతురు. చందనతైలమును గులాబీ అత్తరులో కలిపెదరు. చందనతైలమును కొలదిగ నుపయోగించి తలనూనెలను తయారుచేయుదురు.

సంతోషసమయములం దుపయోగింపబడు సామగ్రిలో ముఖ్యమయినది చందనము. చందనమునకు ప్రాముఖ్యత నియ్యని ప్రబంధము లేదు. దేవునకు చందనము, దేవదాసీకి చందనము, ప్రేమదంపతులకు చందనము, భోజనప్రియునకు చందనము, బహు రోగార్తునకు చందనము—చందన మందరికిని సౌఖ్యము నొసంగుచున్నది. పూర్వము సభాస్థలములందును పలువురు గుమిగూడు ప్రదేశములందును చందన ముపయోగింపబడెడిది. పలువురు గుమిగూడు స్థలములందలి వాయువు అపరిశుభ్రమగు కారణమున దానికి పరిమళము గలిగించి శుభ్ర మొనరించుటకు చందనమును చందనపు దుమారముతో చేయబడిన అగరువత్తులును ఉపయోగింపబడెడివి.

చందనమును ప్రజ లనేక విధములుగ వాడుచున్నారు. చందనపు కర్ర గంధమును మీన నలందు కొనుట సామాన్యము. దీని దుమారముతో అగరువత్తులు చేయుదురు. వైద్యులు చందనమును కలపి మందులు చేయుదురు. చందనతైలమును బట్టీల ద్వారా కర్రనుండి సంగ్రహించి పరిమళ తైలముగను ఔషధముగను, చందనపు పరిమళముగల సబ్బులను చేయుటకును యింకను పలువిధములుగ దీనినుపయోగించుచున్నారు. ప్రస్తుతము దీని వైద్యగుణముల నించుక పేర్కొనెదను.

చందన చూర్ణమును ఆవుపాలతో నిచ్చినను ప్రశస్తమయిన చందిని అత్తరు మూడు లేక నాలుగుచుక్కలను చక్కెరకేళి అరటిపండునందుంచి పుచ్చుకొనినను సెగరోగము నివృత్తించును.

లేత కొబ్బరికాయ నీళ్లలో చందన చూర్ణముకలిపి యిచ్చిన విదాహము కట్టును.

వేసవికాలములో స్నానానంతరము మంచిగంధము మేననలందిన శరీరమునకు చలువజేయును; చెమ్మటలు అంతయెక్కువగ గ్రమ్మవు. శరీరము సుగంధముగను మనోహరముగ నుండును. ఎండ వేడిమివలన గలిగెడు చర్మోద్రేకత చాలవరకు తగ్గును.

మంచిగంధములో హారతి కర్పూరము కచ్చూరములు, కలబంద రసము కలిపి పట్టువేసిన మేహవాత నొప్పులు నిమ్మళించును.

చందనము, రక్తచందనము, తిప్పతీగె, వేప, దాడిను, తెగడ, అల్లము, వస, జటామాంసి కర్పూరము, విడంగము, పరంగి సాంబ్రాణి యీవస్తువులను నేతిలోవేచి, నిప్పులపై వేసి యింటియందలి అన్నిభాగములందును ధూపము వేయునెడల ప్లేగువ్యాధులు చొరబడవని చెప్పబడియున్నది.

మంచిగంధములో కర్పూరము కలిపి పూయుచో పొక్కులు, గడ్డలు అణిగిపోవును.

పైత్యజ్వర బాధితులకు చందనతైలము చాల యుపయోగపడును. నీటగాని, పన్నీటగాని, చందనము నరుగదీసి ఆగంధమును కాలిన పొక్కులమీదను వాపులమీదను పట్టించిన చాలపనిచేయును. వేడివలన వచ్చిన చర్మవ్యాధులు, తలనొప్పులు కూడ నిమ్మళించును.

ద్రవరూపముననున్న రెండుతులముల చందనగంధములో బెల్లపుపాకము, బియ్యపు కడుగు కలిపి పుచ్చుకొన్న పుల్లత్రేపులు, జిగటవిరేచనములు కట్టును. శరీరమందలి ఉష్ణము కూడ తగ్గగలదు.


ప్రఖ్యాతినహించిన జర్మనీ దేశపు ఔషధము "Salvarsan" లో ముఖ్యముగా చందనతైలముయొక్క గుణములన్నియు కలవని తెలుపబడి యున్నది.


ముక్కుమీద మొలచు మొటిమెల నణచుటలో చందనతైలము, అందు రెండింతలు చేర్చిన ఆవనూనె చాల ప్రఖ్యాతి గన్నది.

—o—

# శారదాబిల్లు భయము—ఛాందస వివాహాల ఫలితము.

శారదాబిల్లు అమలులోనికి వస్తే యింక శాస్త్రీయ వివాహాలకు అవకాశం వుండదని ఛాందసులు బిల్లు ముందు మంచిచెడ్డలు, పిల్లలభావిసుఖం ఆలోచించకుండా వివాహాలుచేశారు వగసబెట్టి. ఆసమయాన్ని యేర్పడిన యీడుజోడులను గురించి మాచిత్రకారు డీ క్రింది చిత్రాలు తయారుచేశాడు:—











# పద్ధతులు మారుతున్న విధం.



# ఆంగ్ల భారతదేశముల ఆర్థిక బాధ్యతలు.

## ప్రత్యేక సంఘనివేదికలోని ప్రథమభాగముయొక్క సారాంశము.

ఆంగ్ల భారతదేశములకు గల ఆర్థిక బాధ్యతల వివరములను ప్రోగుచేసి నివేదిక నొకదానిని ప్రచురింపవలసినదిగ కాంగ్రెస్ సంస్థచే నియమింపబడిన ప్రత్యేకసంఘము ప్రచురించియుండిన నివేదికయందలి ప్రథమభాగమువలన భారతదేశమునకు ఆంగ్లేయులు 729 కోట్ల రూపాయల నియ్యవలసినటులుగ తేలుచున్నది.

1857 వ సంవత్సరమువరకు వ్రాయబడినతూర్పు ఇండియా సంఘపు లెక్కలలో వర్తకమున కెంతయయినదియు, రాజ్యస్థాపన కెంతయయినదియు వివరముగ వ్రాయబడియుండని కారణమున 1857-వ సం॥ ఏప్రెల్ 30-వ తారీఖున కంపెనీకి గల ఋణము 5కోట్ల 10లక్షల పౌనులుగ నిర్ణయింపబడినది. పై మొత్తములో 1 కోటి 50 లక్షల పౌనులు ఆఫ్ఘను యుద్ధముల కాయెను. రెండు బర్మాయుద్ధములకును 1 కోటి 40 లక్షల పౌనులు వ్యయమాయెను. చీనా, నేపాలు, పరిష్యా మున్నగు దేశములపైన దండయాత్రలకు 60 లక్షల పౌనులాయెను. తూర్పు ఇండియా కంపెనీ పెట్టుబడి ధనముమీద యిచ్చినవడ్డీ (1833-1857 వరకు) 1 కోటి 50 లక్షల పౌనులు యీవిధమున మొత్తము 5 కోట్ల 10 లక్షల పౌనులాయెను.

కంపెనీవారు విదేశములతో చేసిన యుద్ధములకయిన వ్యయమును ఆంగ్లేయులు భరించవలెననుటకు విన్‌గేట్‌గారి ప్రమాణమును నివేదిక తెలుపుచున్నది. ఆఫ్ఘను యుద్ధములు బ్రిటిషువారి లాభమునకు ప్రారంభింపబడెను. ఈ యుద్ధములవలన కోటిరూప్యముల ఋణము పెరిగెను. పరిష్యాయుద్ధముకూడ బ్రిటిషు ప్రభుత్వమునకే ఈ యంశము లన్నింటిని విన్‌గేట్‌గారు తెలిపిరి.

కంపెనీకిగల 60 లక్షల సరకు నిలువకును 1874-వ సం॥లో 3 కోట్ల 70 లక్షల రూప్యము లియ్యవలసియుండెను. దీనివలన భారతదేశమున కెట్టిమేలును కలుగలేదు.

1857 సం॥లో జరిగిన సిపాయిల కలహమునకు నాలుగుకోట్లు ఖర్చయినవి. 1872 సం॥లో యీ ఖర్చుతో భారతదేశమునకు సంబంధములేదని వ్రాసిన ఉత్తరము నుల్లేఖించిరి. బోయరు యుద్ధముయొక్క ఖర్చులను ఆంగ్లేయులు భరించుటగాక పొలముల పాడైనందుకు 30 లక్షల రూప్యముల కూడ నిచ్చిరి. తూర్పు ఇండియా కంపెనీ పాలనమందు యుద్ధముల కయిననేమి, కంపెనీ సరకుల అమ్మకమునకయిననేమి 11 కోట్ల 12 లక్షల పౌనులు ఖర్చయినవి. ఈధనమును భారతీయులకు ఆంగ్లేయు లియ్యవలెను.

1914-18 వరకు సాగిన యిరోపా మహాసంగ్రామమున కయిన ఖర్చులు రెండువిభాగములుగా వింపబడెను: (1) భారతదేశము ఇంగ్లాండున కుచితముగ నిచ్చిన ధనము, (2) యుద్ధవ్యయములలో ఇండియాభాగము మొదటి దానివిషయమున మనకు 189 కోట్లు రావలసినందులకు సంఘము రెండుకారణములు చూపియున్నది. (1) ఇండియా

ప్రభుత్వమువారికి ఉచితముగా ధనమునిచ్చు అధికారములేదు. కావున దానిని తిరిగి యియ్యవలెను. (2) ఇంతధనమును భారతదేశ మియ్యలేదు. రెండవ విభాగముక్రింద 171 కోట్లు భారతదేశమునకు రావలెను. కనుక విదేశములందు జరిగిన యుద్ధములక్రింద భారతదేశమునకు 397 కోట్లు రావలయునని సంఘము తేల్చినది.

చీనా, ఏడెన్, ఇండియా కార్యాలయము, కాన్సొలేట్లకై 2 కోట్లయినది. దానిని ఆంగ్లేయులు భరించవలెను.

బర్మా ఆదాయ వ్యయపట్టికలలో 1886 నుండి నష్టములు 15 కోట్లు, రైల్వే నష్టములు 22 కోట్లు, భారతదేశ రక్షణమునకు సం॥నకు కోటిచంతున 45 కోట్లు మొత్తము 82 కోట్లు ఆంగ్లేయులనుండి భారతీయులకు రావలెను.

భారతదేశమున కుపకరింపని ప్రదేశములలో ఆంగ్లేయుల సౌకర్యార్థము వేయబడిన రైల్వేలకయిన 33 కోట్లను భారతీయుల కియ్యవలెను. ఆదియందు రైల్వే ఆస్తి ప్రభుత్వమునకు సంప్రదించినపుడు ప్రజలకు 50 కోట్ల నష్టమాయెను. ఈ ధనము భారతదేశమున కంటగట్ట న్యాయము కాదు. మారకపుపద్ధతులవలన దేశము చాల నష్టపోయినది. రైల్వే ఋణమును ప్రభుత్వము తీసికొన్నప్పుడు యీ మొత్తములో మినహాయించవలెనని సంఘము సలహా నిచ్చినది. టెలిగ్రాపు మున్నగువాటి విషయమున పరిహారము కోరుట లేదు. కాని ఢిల్లీ నిర్మాణపు దుబారా తీవ్రముగ ఖండింపబడెను. మొత్తము మీద 729 కోట్లు ఆంగ్లదేశము భారతదేశమున కియ్యవలెనని సంఘము నివేదికద్వారా తెలిపియున్నవి.

---

ద్వితీయ వత్సర విజయప్రయాణము.

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురు మొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆ యా గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. సూక్ష్మమార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాభివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# నాడీ భేదము.

## చిదంబరయ్యగారి సాంఘిక దూషణము

శ్రీ బందరు సూర్యనారాయణమూర్తి గారిట్లు వ్రాయుచున్నారు:—


ఆంధ్రదేశములోని నాడీభేదములను గురించి వారివారికి తెలిసిన విషయమును తెలియజేయవలయునని స్వధర్మ ప్రకాశినీ సంపాదకులు కనుపర్తి మార్కండేయ శర్మగారు పత్రికలందు ప్రచురింపగ అందులకు సమాధానముగ తమకు తెలిసిన మహోత్కృష్టమగు విషయములను వెల్లడి జేయుచున్నట్లుగ తలచుచు కడపజిల్లా జమ్మలమడుగు గ్రామవాసి శ్రీ ఆర్యప్రకాశికా సంపాదకులు ఘుడియారం చిదంబరయ్యగారు జూన్ 22-వ తేది ఆంధ్రపత్రికలో యిదివరలో లోకమునకు వెన్నెలవలె తెలిసిన విషయములనే మరల నొకమారు యేకరువు బెట్టుచు ఆ సమయమున విశ్వకర్మ సంఘముమీద తమకు గల హృదయస్థవైరభావములను వెల్లడి గావించియుండిరి. ఘుడియారం చిదంబరయ్యగారు వ్రాసిన యీక్రింది విషయమును సర్వమానవ సోదరత్వమును, సమత్వమును వాంఛించు పాఠకులగమనికకై పొందుపరచుచున్నాను.—

"ఏలేశ్వరోపాధ్యాయులవారు జగత్పండితులు. వీరు లక్ష సంఖ్యలైన బ్రాహ్మణులకు వేదములు శాస్త్రములు నేర్పెడు మహోపాధ్యాయులు. అట్టి మహనీయునివద్దకు నొక్క కంసాలివాడు విప్రవేషము దాల్చి వేదములను జదువుచు కొంత పాండిత్యము గడించినతోడనే వారి (వాని అని గాబోలు వీరియుద్దేశము! బుద్ధి చాతుర్యములను గనుగొని తన కుమారికను వానికిచ్చి పెండ్లి జేసియుండగా కొద్ది దినములకు వాని వృత్తాంతము బయలుపడిన తోడనే వాడు పారిపోవుటయు వుపాధ్యాయులవారు మహాదుఃఖముతో ఈ కలికాలంబున కులసంకరంబు గాకుండునట్లు ద్రావిడ, కర్నాట, మహారాష్ట్ర, ఘూర్జర, ఆంధ్రరాష్ట్రములను సంచారము చేసి, ఆంధ్రదేశమందీక్రింద నుదహరించి ఈ విధముగా నాడీ భేదములను కల్పించిన వారైరి."

అనంతరము నాడీభేదములగురించి వ్రాసియున్నారు. యీ మహాపరిశోధకాగ్రేసరులు, అనంతరము యేమిజరిగినదో వివరముగ వ్రాయరైరి. ఏలేశ్వరోపాధ్యాయుల కొమరిత విద్యావతి నంగనాచి విశ్వకర్మ సంజాతుడగు రామాశ్రమియొక్క వర్ణము నెరింగియు ఆమె మనసారప్రేమించి పెండ్లియాడినది. తరువాత రామాశ్రమి జన్మవృత్తాంతము తెలిసినను ఆమె అతనిని విడువక అతనితోడనే ఆమె పవిత్రజీవిత మంతటిని గడపియుండగ ఆ విషయమును చిదంబరయ్యగారు మరుగుపరచిరి.

ప్రస్తుతము నేను వ్రాయునదిదిగాదు. ఈయన యీ వివరముల నిచ్చుచో కంసాలివాడని విశ్వకర్మ శ్రేష్ఠుడగు రామాశ్రమిని తిట్టియున్నాడు. సర్వమానవ సోదరత్వమును వాంఛించు యీ దినములలోకూడ యిటులొాకవర్ణమును వాడువీడని దూషించుటకు పూనుకొనిన చిదంబరయ్యగారి సంకుచిత దౌష్ట్యవర్తనమును పాఠకులే గమనింపవలయును. విశ్వకర్మకులజుని కంసాలివాడని యీ బాపడగు చిదంబరయ్య వ్రాయుటనుజూచి విశ్వకర్మసోదరు డీయనను యీయన కులమును బ్రెమ్మిగాడు, బాపన

వాడు, బ్రెహ్మిగాడు అని తిట్టకుండ విడచునా? ఇంతకును యిట్లు ఒకరినొకరు తిట్టుకొనుటలోన గల సౌమ్యమేమియో బోధయగుటలేదు. మానవులందరును సమానమే యను సమయమున ఒక కులముకన్న యింకొక కుల మెటు లెక్కువకాగలదో బోధయగుటలేదు. ఇంకముందేనియు యీ చిదంబరయ్యగారు ఎదుటివానిని గౌరవించి నీవు గౌరవమును పొందుమను విషయమును గురుతించి యిట్టి దూషణ ప్రవర్తనను కట్టిపెట్టెదరుగాక.




అమెరికాస్టేట్ భవన మిటీవలనే నిర్మింపబడినది. ఇది ఆకసము నంటునటు లున్నది.

టెలిగ్రాఫ్ అడ్రస్. టెలిఫోను నెంబరు. పోస్టుభాక్సు నెంబరు.
"ఆనందబోధిని" మదరాసు. 3005 167
కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

### సంవత్సర చందా 1-రూపాయ మాత్రమే.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయా ప్రాంతము లందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంప బడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము కొరకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాస కర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మంచకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లనుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించివ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండిసకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందా దారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జి చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 $\frac{1}{2}$ పేజీకి—రు. 12-0-0 $\frac{1}{4}$ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

# నారాయణ సంజీవి

## తైలము



